RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 164 పేజీలు: 08 శనివారం29నవంబర్ 2025

## కాళేశ్వరంపై కేసీఆర్ కు షాకిచ్చిన కవిత



ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కామారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరాకూ నీళ్ళు రాలేదన్నారుప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్యాకేజీ 21, 22 డబ్బులన్నీ కాంట్రాక్టర్లకే వెళ్ళినట్లు ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టువల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని కుండబద్దలు కొట్టినట్లు కవిత చెప్పారు. ఈవిషయాలు చెబితే బీఆర్ఎస్ నేతలు తనమీద నోరువేసుకుని పడిపోతున్నట్లు ఎద్దేవాచేశారు. కుట్రచేసి తనను బీఆర్ఎస్ లో పంపించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. బీసీ రిజర్వేషన్లగురించి మాట్లాడుతు మొదటి ద్రోహి బీజేపీ అయితే రెండో ద్రోహి కాంగ్రెస్ పార్టీనే అన్నారు.




## అన్న క్యాంటీన్లపై ప్రత్యేక దృష్టి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు సలహా కమిటీలు ఏర్పాటు చేస్తూ ఇవాళ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం రాష్ట్ర స్థాయిలో ఓ సలహా కమిటీ, అలాగే ప్రతీ క్యాంటీన్ కు ఓ కమిటీ ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు, వారి బాధ్యతలు ఏ విధంగా ఉంటాయన్న అంశాలపై ప్రభుత్వం జారీ చేసిన జీవోలో వివరాలు ఇచ్చారు. త్వరలోనే ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి.కమిటీ అన్న క్యాంటీన్ ఆపరేషన్లపై రోజువారీ-వారపు రికార్డులు నిర్వహిస్తుంది. సీసీటీవీ, ఎఫ్ఆర్ఎస్ వంటి టెక్నాలజీ పరికరాల పరిశీలన కూడా చేస్తారు. లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తారు. సేవల్లో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరిస్తారు.




## డ్రైవర్ ఖాతాలో రూ. 331 కోట్లు

ప్రజా గొంతుక డెస్క్ ఆగస్టు 2024 నుంచి ఏప్రిల్ 2025 మధ్య కేవలం కొద్ది నెలల వ్యవధిలో ఆ రాపిడో డ్రైవర్ ఖాతాలో రూ.331.36 కోట్లు జమ అయ్యాయి. ఈ మొత్తాన్ని చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. ఈ మొత్తం నుంచి కోటి రూపాయల కంటే ఎక్కువ మొత్తాన్ని గుజరాత్‌కు చెందిన యువ రాజకీయ నాయకుడు ఆదిత్య జులా వివాహం కోసం ఖర్చు చేయబడినట్లు ఈడీ ఆరోపిస్తోంది.



## పీఎం పదవిని త్యాగం చేసిన సోనియా గాంధీ

ప్రజా గొంతుక డెస్క్ సోనియా గాంధీ 20 ఏళ్లకు పైగా దేశ కాంగ్రెస్ నేతగా ఉన్నారు. ఆమె అధికారాన్ని త్యాగం చేశారు. ఆ రోజుల్లో (2004) సోనియాగాంధీ ప్రధాని కావాలని అబ్దుల్ కలామ్ (మాజీ రాష్ట్రపతి) కోరుకున్నారు. అయితే ఆమె అధికారాన్ని త్యాగం చేసి, తనకు బదులుగా ప్రధానమంత్రి పదవికి మన్మోహన్ సింగ్ పేరును ప్రతిపాదించారు' అని డీకే శివకుమార్ తెలిపారు. ఆర్థికశాస్త్రంలో నిపుణులైన మన్మోహన్‌ను ప్రభుత్వాధిపతిగా సోనియాగాంధీ ఎన్నుకున్నారని, ఆశా వర్కర్ల స్కీమ్ వంటి పలు సంక్షేమ చర్యల్లో ఆమె నాయకత్వ శైలి కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ప్రశంసించారు.

## పంచాయతీ ఎన్నికల్లో జోక్యం చేసుకోలేం



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను అడ్డుకోలేమని హైకోర్టు సీజే ధర్మాసనం తేల్చిచెప్పింది.రాజ్యాంగ నిబంధన ద్వారా జారీచేసిన ఉత్తర్వుల్లో జోక్యం కూడదని, ఎన్నికల నిలిపివేత సరికాదని సుప్రీంకోర్టు పదేపదే చెప్పిన విషయాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణ 8 వారాలకు వాయిదా వేసింది.

## అందుబాటులోకి మల్టీ లెవల్ పార్కింగ్



ప్రజా గొంతుక డెస్క్ నిత్యం రద్దీగా ఉండే బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.6 కోట్లు వెచ్చించి మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సముదాయాన్ని నిర్మించింది. ఇన్నిరోజులు అక్కడ ట్రయల్ రన్ ద్వారా వాహనాలు నిలుపారు. శనివారం ప్రజలకు దీనిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

## అమరావతిలో 15 బ్యాంకుల శంకుస్థాపన.




ప్రజా గొంతుక డెస్క్ మరోసారి అభివృద్ధి వేగాన్ని అందుకుంది. అమరావతిలో ఒక్కరోజులోనే 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం29
నవంబర్ 2025

# ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఆశీర్వదించండి గ్రామానికిసేవచేస్తా



ప్రజా గొంతుక డెస్క్ రిపోర్టర్ జి. లిరమేష్ చిల్పూర్ మండలంకొండాపూర్ మరియు ఎర్రకుంట తండా ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాని మీ అందరి ఆశీస్సులు ఉండాలని మీ బంజారా ముద్దు బిడ్డ ప్రజా నాయకుడు మీ గుగులోతు దేవేందర్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చిన్న మేని పోస్టు రిలీజ్ చేశారు గెలిపిస్తే ప్రతి ఇంటికి నిత్యం నీటి సరఫరా చేస్తాను రోడ్లు మరమ్మత్తులు కొత్త రహదారుల మరియు కొత్త గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా ప్రణాళిక శుభ్రమైన గ్రామం ప్రతి వీధిలో క్లిన్ గ్రీన్ స్వచ్ఛ గ్రామం పాఠశాలలు విద్యార్థులకు ప్రత్యేక సహాయం వృద్ధులకు వికలాంగులకు సహాయ పథకాలు గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహితగ్రామ సమస్యలు వెంటనే పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ పేద కుటుంబాల కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమాలు యువతకు ఉద్యోగ క్రీడ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను అని తెలియజేశారు

# చిరంజీవి ట్రస్ట్‌కు కేంద్రం ఎఫ్.సి.ఆర్.ఏ అనుమతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ (సీ.సీ.టీ) కీ విదేశీ విరాళాలు స్వీకరించే అవకాశం కేంద్రం ఇచ్చింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్.సి.ఆర్.ఏ) కింద కేంద్రహోంశాఖగురువారంఅనుమతులను మంజూరు చేసింది. ఈ నిర్ణయం ట్రస్ట్ సేవా కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుందని ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నారు. 1998లో ప్రారంభించిన చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్, ముఖ్యంగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మరియు ఐ బ్యాంక్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ప్రజలకు సేవలు అందిస్తోంది. ట్రస్ట్ నిరంతరంగా రక్తదాన శిబిరాలు, ఉచిత నేత్ర శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ ప్రజల జీవితాలను మార్చుతుంది. తాజాగా ఎఫ్.సి.ఆర్.ఏ అనుమతులు లభించడంతో, విదేశాల్లోని దాతల నుంచి విరాళాలు స్వీకరించటం సాధ్యమవుతోంది. ఈ పరిణామం ద్వారా సేవా కార్యకలాపాలను మరింత విస్తరించడం సులభమని ట్రస్ట్ అధికారులుతెలిపారు. ఎఫ్.సి.ఆర్.ఏ–2010 చట్టం ప్రకారం, విదేశీ విరాళాలు స్వీకరించే ప్రతీ స్వచ్ఛంద సంస్థ కేంద్ర హోంశాఖలో నమోదు చేసుకోవడం తప్పనిసరి. ఇందుకు సంబంధించిన దరఖాస్తును హోంమంత్రి అమిత్ షా ఆమోదించారు. కేంద్రం తెలిపిన ప్రకారం, ఈ ప్రక్రియ ద్వారా విదేశీ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉంటుంది. చిరంజీవి కుటుంబ సభ్యులు ఈ కేంద్ర నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "ఈ గుర్తింపు మా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్తాం"అని వారు తెలిపారు.





# పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:28బలమున్న అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణగ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్ లో పెద్దవూర,తిరుమలగిరి సాగర్ పార్టీ మండల కమిటీల సంయుక్త సమావేశం ఎస్ కె బషీర్, వి పుల్లయ్య ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం మతం ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. ఇప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధ్యం మంచినీళ్లు మురికి కాలువలు సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వీటికి పరిష్కారం కావాలంటే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కేరళ తరహా పంచాయతీ పాలన అందించడానికి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి ముందుంటామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాయని కాబట్టి ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్, ఇరు మండలాల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, దంతాల నాగార్జున, జగదీష్, చాంద్ పాషా, బుర్రి సైదులు, దోరేపల్లి మల్లయ్య, పొదిల వెంకన్న, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# షోటోఖాన్ కరాటే ఛాంపియన్ షిప్ లో విజయభేరి మోగించిన.. శ్రీశ్లోక స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:28 నల్గొండ జిల్లా నకిరేకల్ లోజరిగిన ఇంట్రెస్ట్ స్టేట్ కరాటే షోటో ఖాన్ ఛాంపియన్షిప్ 2025లో జరిగిన టోర్నమెంట్లో విజయ పతాకం ఎగరవేసిన శ్లోక స్కూల్ విద్యార్థులు ఈ టోర్నమెంట్లో 6.స్వర్ణ పథకాలు. 9వెండి పతాకాలు. 2కాంస్య పథకాలు విద్యార్థులు సాధించారు వీరిని శ్లోక స్కూల్ చైర్మన్ కుకుడాల. ఆంజనేయులు, డైరెక్టర్స్.శ్రీచెరుకు నవీన్,కుకుడాల సంతోష్,కుకుడాల నరేష్ ,గుజ్జారి నవీన్, శ్లోక స్కూల్ ప్రిన్సిపాల్ ఫకేహ సుల్తానా మేడం, కరాటే మాస్టర్. కె. సైదులు. మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, కరాటే అనేది నేటి తరంలో ఎంతో ప్రాముఖ్యమైనది ముఖ్యంగా అమ్మాయిలకు ఒక ఆత్మ రక్షణ కవచం లాగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకుంటే ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని ఆయన తెలిపారు



# భద్రాచలం గ్రామ పంచాయతీ

18వ వార్డుకి నామినేషన్ దాఖలుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెల్లం కామేశ్వరి మాట్లాడుతూ డిసెంబర్ 11వ తేదీన జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో 18వ వార్డుకి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా అమూల్యమైన ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో ఉన్న సమస్యల మీద నికార్చమైన అవగాహనతో ఉన్న తనకు ఓట్లు వేస్తే నిరంతరం ప్రజల కోసం సేవ చేస్తానని అన్నారు. వార్డు ప్రజల సమస్యలే తమ దేంగా పని చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోసుల వెంకటశ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ మండల సర్వసభ సమావేశం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,మునుగోడు):నారాయణపురం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ సమావేశాన్ని మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అవకాశం ఉన్నచోట సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేయాలని సూచించారు. పార్టీ పరంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి విజయానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేష్ గౌడ్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీళ్ల జంగయ్య, మండల తెలుగు యువత నాయకులు యర్ర మహేష్, జగదీష్,చింటూ, నర్రి నరసింహ, బొల్లెపల్లి భగవంత్, కడ్తల స్వామి, వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, బొడ్డుపల్లి అంజయ్య, మొగుదాల రాములు, గట్టిల రాములు తదితరులు పాల్గొన్నారు.



# గొందిగూడెం నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ /28అశ్వాపురం: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అశ్వాపురం మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిధిలోని గొంది గూడెం లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని గురువారం మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డీఎస్పీ వెంట అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి , ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు



# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్‌పార్టీనాయకత్వంసంసిద్ధం కావాలి మాజీ ఎమ్మెల్యే సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

వేంసూర్ మండల ముక్య నాయకులతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యింది అని పజలకు అవగాహన కల్పిస్తు ప్రచారం నిర్వహించాలని, గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని, స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంపై జర్నలిస్టుల మహా ధర్నా

హైదరాబాద్ నవంబర్ 28 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నా జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయడం, ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయడం, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడం వంటివి ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, నవంబర్ 6న జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని నిర్ణయించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణతో పాటు యూనియన్ సభ్యులు పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సత్యనారాయణపురం లో పుచ్చకాయల శ్రీనివాస రెడ్డి గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు వేంసూర్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల శ్రీనివాస రెడ్డి గారు ఆనారోగ్యంతో బాదపడుతున్నా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## కొండ్రుపాడు లో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామానికి చెందిన తడికమళ్ళ సుధాకర్ – మాధవి దంపతుల కుమారుడు సంజయ్ – దేవకి ల రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు.

## కల్లూరు పట్టణం నందు కల్లూరు ఏఎంసీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి



గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కల్లూరు పట్టణం నందు కల్లూరు ఏఎంసీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్, కిసాన్ సెల్ తల్లాడ మండల అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, భూక్య అంజయ్య, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, కుప్పాల నరసింహారావు, బాలశౌరి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: నవంబర్:28 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని4వవార్డ్ లో నివాసం ఉంటున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్లకొండ యాదగిరి ఆకాల మరణం చెందిన విషయం తెలుసుకొని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది, అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యం కల్పించడం జరిగినది. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలపడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొహియుద్దీన్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది



## విద్యార్థులకు బాల్య వివాహల పై అవగాహన సదస్సు

జగిత్యాల జిల్లా నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామ పంచాయతీ ఆవరణంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ అరవింద కోఆర్డినేటర్ కరుణశ్రీ. మాట్లాడుతూ బాల్య వివాహాల ప్రమాదాలు మరియు చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నష్టాలు చట్టపరమైన శిక్షలుబాల్య వివాహాలు ఆరోగ్యపరంగా, విద్యాపరంగా, సామాజికంగా తీవ్రమైన నష్టాలను కలిగిస్తాయి.చిన్నారుల వివాహాలు జరిగితే తల్లిదండ్రులు, వరుడు, పండితులు మరియు ఇతర సంబంధితులపై కఠిన శిక్షలు అమలవుతాయని చెప్పారు.చిన్నారులపై ఏదైనా హింస, వేధింపులు అనిపించినప్పుడు వెంటనే హెల్ప్ లైన్ సేవలను ఉపయోగించాలని సూచించారుప్రధాన హెల్ప్‌లైన్ నంబర్లుచైల్డ్ హెల్ప్ లైన్: 1098పోలీస్ హెల్ప్ లైన్: 100మహిళా హెల్ప్ లైన్: 181జాతీయ అత్యవసర సేవ: 112అత్యవసర వైద్య సేవ: 108ఆపదలో ఉన్న అమ్మాయిలకు: 8712670783సైబర్ నేరాలు: 1930దివ్యాంగుల హెల్ప్ లైన్: 155326వృద్ధుల హెల్ప్ లైన్: 14567వక్తలు బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసి పని చేయాలని, బాలికల భవిష్యత్తు రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులు, తల్లులు బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్ అంగన్వాడి టీచర్ లాల్ బి హరిత లలిత అంగన్వాడి ఆయాలు ఏఎన్ఎం లక్ష్మి ఆశాలు వసంత మంగ తల్లిదండ్రులు పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి మాదినేని

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ శాఖ కార్యదర్శుల సమావేశం కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ ) ప్రవేశ పెట్టిన నిబంధనల వలన కత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణ ధరకు దళారీలకు పత్తిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని వెంటనే నిబంధన ఎత్తివేసి పాత పద్ధతిలో ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని నిబంధనలు సడలించి వెంటనే కొనుగోలు చేయాలని వాతావరణ పరిస్థితులకు అధిక వర్షాలకు నష్టాలు వాటిల్లినప్పుడు రైతులకు భరోసా కల్పించే పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే భీమా చెల్లించి నష్టపోయిన సమయంలో సాగులో ఉన్న రైతులకు వెంటనే అందేటట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ మన్నేపల్లి రామారావు పులి వెంకట నరసయ్య షేక్ నన్నేసాహెబ్ పేరసాని వెంకటయ్య వావా సతీష్ పాటిబండ్ల సత్యనారాయణ కర్లకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి అభిషేకం, మహా పడిపూజ....



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:28నల్లగొండ పట్టణం ఎస్ఎల్ఎన్ కాలనీ లోని వెన్నెల సారీస్ జువెలరీస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి మహా అభిషేకం,మహా పడిపూజ అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారికి సమర్పించిన పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీరు, పసుపు, గంధం, వివిధ రకాల పండ్ల రసాలతో అయ్యప్ప స్వామివారి మూలవిరాట్టుకు శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అభిషేకం జరుగుతున్నంత సేపు భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ భక్తి పారవశ్యంతో భజనలు చేశారు. భక్తులలో ఆధ్యాత్మిక అనుభూతిని నింపింది. ప్రత్యేకంగా అలంకరించిన 18 పవిత్ర మెట్లకు (పడి) మహా పడిపూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ పూజా కార్యక్రమాన్ని మేడం విశ్వ ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న మాలధారులు, భక్తులతో పడిపూజలో ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. రంగురంగుల పుష్పాలు, దీపాలతో అలంకరించబడిన పడిని చూడటం భక్తులకు కన్నుల పండుగగా అనిపించింది.నిర్వాహకులు చొక్కారపు వెంకటేశ్వర్లు, మాధవి,సాయి నిఖిల్, వెన్నెల, లక్ష్మమ్మ, స్వామివారి సేవలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం భక్తులందరికీ మహా ప్రసాద వి జరిగింది. ఈ కార్యక్రమంలోవినోద్, ప్రీతీ, నిర్మల, దేవేందర్,పుష్ప, ఆంజనేయులు, సముద్రాల కుమార్, రాములమ్మ, శ్రీధర్, పద్మ, ప్రభ, వేణు,భాను, సురేష్, మమత, కవిత, భవాని, సరిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం భారీ మెగా హెల్త్ క్యాంప్....

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:28పోలీసు సంక్షేమంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక దృష్టి...అపోలో, రినోవా, మెడికవర్, మ్యాక్స్ విజన్, రైన్బో, క్లౌ డెంటల్, ఐఎంఏ, జిజిహెచ్ నల్లగొండ వైద్యుల సహకారంతో శిబిరం...సుమారు 2000 మంది సిబ్బందికి %బీూ%, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, పి ఎఫ్ టి, బి ఎండి, ఎక్స్‌రే వంటి పరీక్షలు...నిపుణులైన కార్డియాలజీ, ఆర్థో, జనరల్, గైనకాలజీ, గ్యాస్ట్రో, డెర్మా, పీడియాట్రిక్, ఆంకాలజీ, ఈ ఎన్ టి, పల్మనాలజీ, డెంటల్ వైద్యుల సేవలు...సిబ్బందికి అవసరమైన మందుల పంపిణీ కెమిస్ట్స్ %ఒ% డ్రగిస్ట్స్ సహకారం...విధుల్లో ఒత్తిడి కారణంగా పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని ఎస్పీ సూచన...రోజువారీ వ్యాయామం, నడక, యోగా తప్పనిసరిగా ఆచరించాలన్న ఎస్పీ...గత సంవత్సరం క్యాంప్‌లో గుర్తించిన 8 మంది హార్ట్ కేసులను సమయానికి చికిత్సతో కాపాడినట్లు ఎస్పీ తెలిపారు...హెల్త్ క్యాంప్ విజయానికి సహకరించిన వైద్యులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు..రేపు మిర్యాలగూడ డివిజన్ సిబ్బందికి కూడా హెల్త్ క్యాంప్ నిర్వహణ...కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, డీఎస్పీలు, వైద్యులు, ఐఎంఏ ప్రతినిధులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు...

## నవీన్ యాదవ్ ను, కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన, మానస నాని:



సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి న్యూస్ :నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మానస నాని. హైదరాబాద్,ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ యువ నాయకులు మానస నాని బోరబండ లో తన గెలుపు కోసం కృషి చేసినందుకు గాను నవీన్ యాదవ్.ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది.

## కొత్తగూడెం టూ టౌన్‌లో బైండ్ ఓవర్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 28/ కొత్తగూడెం: కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు టూ టౌన్ సీఐ డి ప్రతాప్ ముఖ్యమైన చర్య తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని 13 మంది రౌడీ షీటర్ ఉండగా ఈరోజు ఆరుగురు రౌడీ షీటర్లు, కొత్తగూడెం ఎమ్మార్వో ముందు. బైండోవర్ చేశారు. రాబోవు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి. ఎన్నికల్లో గొడవలు చేయకుండా. వారిని సెల్ఫ్ షూరిటీపై విడుదల చేశారు.టూ టౌన్ సీఐ మాట్లాడుతూ, ప్రజలు రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం29 నవంబర్ 2025



# రంగదామునిపల్లెలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ అవగాహన సదస్సు

జగిత్యాల జిల్లా నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగదాముని పల్లె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్రవంతి చైల్డ్ ఆఫీసర్ శ్రీ కన్య మాట్లాడుతూ బాల్య వివాహాల ప్రమాదాలు మరియు చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నష్టాలు చట్టపరమైన శిక్షలుబాల్య వివాహాలు ఆరోగ్యపరంగా, విద్యాపరంగా, సామాజికంగా తీవ్రమైన నష్టాలను కలిగిస్తాయి.చిన్నారుల వివాహాలు జరిగితే తల్లిదండ్రులు, వరుడు, పండితులు మరియు ఇతర సంబంధితులపై కఠిన శిక్షలు అమలవుతాయని చెప్పారు.చిన్నారులపై ఏదైనా హింస, వేధింపులు అనిపించినప్పుడు వెంటనే హెల్ప్ లైన్ సేవలను ఉపయోగించాలని సూచించారుప్రధాన హెల్ప్‌లైన్ నంబర్లుచైల్డ్ హెల్ప్ లైన్: 1098పోలీస్ హెల్ప్ లైన్: 100మహిళా హెల్ప్ లైన్: 181జాతీయ అత్యవసర సేవ: 112అత్యవసర వైద్య సేవ: 108ఆపదలో ఉన్న అమ్మాయిలకు: 8712670783సైబర్ నేరాలు: 1930దివ్యాంగుల హెల్ప్ లైన్: 155326వృద్ధుల హెల్ప్ లైన్: 14567వక్తలు బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసి పని చేయాలని, బాలికల భవిష్యత్తు రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులు, తల్లులు బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఎస్ఎస్ హెచ్ఎం హే నా హేరియల్ ఉపాధ్యాయులు మరియు టీచర్లు అంగన్వాడి టీచర్ రమాదేవి రాజేశ్వరి అంగన్వాడి ఆయాలు మరియు ఆశా రామ తల్లిదండ్రులు పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలి తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి



ప్రజా గొంతుక న్యూస్ , ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 46 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీవో జారీ చేసి తీవ్ర అన్యాయం చేసింది గతంలో 22 శాతం రిజర్వేషన్లు ఉంటే ఈ జీవో తో 17% శాతానికి పరిమితం అయింది అంటే ఇది బీసీల పట్ల తీవ్ర అన్యాయం చేయడమే అవుతుంది. 42 శాతం రిజర్వేషన్లు తోనే ఎన్నికలకు వెళ్తాం అని చెప్పిన బీసీ సమాజానికి మోసం చేయడం బాధాకరం. అఖిలపక్షంగా ప్రధానీ మోడి దగ్గర ఒత్తిడి తీసుకురావాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ఊసే ఎత్తకపోవడం అంటే ఇది బీసీలను కనీసం సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసిలుగా బీసీలకు అవకాశాలు కల్పించడం ఇష్టం లేదని భావిస్తున్నాం.అలాగే మంచిర్యాల జిల్లాలో మొత్తం సర్పంచ్ స్థానాలు 306 ఉంటే బీసీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించాల్సిన స్థానాలు 155 ఇప్పుడు కేటాయించిన స్థానాలు 23 జిల్లాలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు అవుతుంది కేవలం 7 శాతం మాత్రమే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,శాఖపూడి భీమ్సేన్, కీర్తి బిక్షపతి ,అంకం సతీష్, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి,పంపరి వేణుగోపాల్, వెంకటేష్, వేముల కిరణ్, చెలిమెల అంజయ్య, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌కుపిలాయిపల్లి కాలువను తెచ్చిన ఆపరభగీరధుడుభూపాల్ రెడ్డి

చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం కేంద్రం లో జరిగిన కామ్రేడు చింతల భూపాల్ రెడ్డి సంతాప కార్యక్రమమునకు బిసి జాక్ రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ మండల నాయకుడు మొగుదల రమేష్, సర్వేల్ శ్రీనివాస్, వంటల రవి యాదవ్,పర్వతాలు యాదవ్,అనేక మంది కామ్రేడు నాయకులు ,ఆత్మీయులు హాజరు కావటం జరిగిందిఈ సందర్భంగా చిలకల శ్రీనివాస్ యాదవ్,భూపాల్ రెడ్డి ,క్రమశిక్షణ,పట్టుదల గల వ్యక్తి అని,పేదల పెన్నిధి,వెనుకబడ్డ వ్యక్తులకు ఆప్త బాంధవుడు చౌటుప్పల్ కు పిలాయిపల్లి కాలువను తెచ్చిన అపర భగీరథుడు అంతే గాక 2006 చౌటుప్పల్ చెరువు నిండి కట్ట తెగే ధశలో రాత్రికి రాత్రి అహర్నిశలు కష్టపడి ప్రజల ప్రాణాలను కాపాడిన మహానుభావుడు మా మధ్య లేకపోవటం బాధగా వుంది అని 2002 ల్లో నేను వేలాది మందికీ కంప్యూటర్ కోర్సులూ నేర్పించిన సందర్భముగ నాకు అప్పటి ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,సర్పంచ్ భూపాల్ రెడ్డి నాకు పెద్ద ఎత్తున సన్మానం చేసి నన్ను ప్రజలకు అండగా ఉండాలనీ ధీవించిన మహానుబాహులు,మహిళలకు,రైతులకు,బీదలకు తోడుగా ఉన్న భూపాల్ రెడ్డి చనిపోవటం చౌటుప్పల్ కు తీరని లోతు అని తెలుపుతు కుటుంబానికి సంతాపమును తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

# వేములవాడ దేవస్థానానికి పశువుల గడ్డి కట్టలు దానం



జగిత్యాల జిల్లా నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామలో చింతకుంట శ్రీనివాస్ తండ్రి లచ్చయ్య వారి యొక్క పొలంలోనున్న పశువుల గడ్డి కట్టలు 51, వీటిని, ట్రాక్టర్ ద్వారా, శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం, వేములవాడ, లోని గోశాల ఇన్చార్జి వెంకటేష్ కు అప్పగించడం జరిగింది

# ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి







సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు...ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి.ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి. పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మీడియా సెంటర్ ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులుఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఎంసిఎంసి సెల్ మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు.1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్ ఎంసిఎంసి కమిటీ సభ్యులు తాళ్లూరి మురళి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిమనోభావాలనుకించపరిచిన కోమటిరెడ్డిని భర్తరఫ్ చేయాలి పద్మశాలి సంఘం డిమాండ్





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం శుక్రవారం సామాజిక వర్గం మనోభావాలను కించపరిచిన కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేసినారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోలీస్ కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గత 14 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ సింధాంతాలకు అంకితమై పార్టీ అధికార ప్రతినిధిగా పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నిస్వార్థంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్న నల్లగొండ జిల్లాకు చెందిన ఒక బీసీ నాయకుడు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పున్న కైలాస్. కు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పద్మశాలి పున్న కైలాస్ నేతకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి లెటర్ రాయడాన్ని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు బీసీ సంఘం నాయకులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో పద్మశాలీల మనోభావాలను గాయపరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైఖరికి నిరసన తెలియజేస్తూ పున్న కైలాస్ నేతకు తమ సపోర్ట్ మద్దతు తెలియజేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని పద్మశాలి సంఘం డిమాండ్ చేసినారు. జిల్లా అధ్యక్షునిగా కొనసాగే విధంగా సహకరించాలని లేనియెడల బీసీల , పద్మశాలీల ఆగ్రహానికి పార్టీ నష్టపోకుండా చేసుకోవాలని కోరినారు. జిల్లాలో పద్మశాలీలను బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేసే కుట్రలో భాగంగా కైలాస్ నేతను డీసీసీ పదవి నుంచి తొలగించేందుకు వెంకట్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినారు మంత్రి కోమటిరెడ్డి పద్మశాలీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు గజెల్లి వెంకటయ్య , పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు చిప్పరామస్వామి, ఆడిచర్ల రాజేశం , అశోక్ వేముల, పి శ్రీనివాస్, అంకం సతీష్ , చెలిమెల అంజన్న, డి రాజేశం గౌడ్ , జోరిగాల సత్యనారాయణ , గోపతి లక్ష్మణ్, పి నరసన్న ,భిక్షపతి , రాజన్న ,చారి తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకు బండ్ పై భారీ టిప్పర్ల మట్టితోలకం నిలిపివేయాలి



బత్తినేని రామకృష్ణ అంబారుపేట...... ప్రజా గొంతుక న్యూస్ //మదిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గత నెల రోజులు నుంచి అంబారుపేట మధిర మధ్యలో గల ట్యాంక్ బండపై భారీ టిప్పర్లు మట్టి తోలకం.అసలే ట్యాంక్ బండ్ రోడ్డు అంతంతమాత్రంగా ఉండి బద్దలుగా పగిలిపోతున్న ఈ ట్యాంక్ బండ్ పై మధిర లోని ఒక ప్రైవేటు వెంచర్కు గత 30 రోజుల నుంచి భారీ టిప్పర్లు తిరుగుతున్నాయి సాయంత్రం టైంలో ట్యాంక్ బండ్కు వచ్చే వారు ఈ టిప్పర్లతో చాలా ఇబ్బంది పడుతూ ట్యాంకు బండ్ కి రావడమే మానేశారు.ఈ ప్రమాదకరమైన టిప్పర్లను మున్సిపాలిటీ వారు కానీ ఆర్ అండ్ బి వారు కానీ హెచ్చరించిన పాపాన పోలేదు.ట్యాంక్ బండ్ రోడ్డు పూర్తిస్థాయిలో డామేజ్ అవ్వకముందే ఇకనైనా మున్సిపాలిటీ వారు కానీ ఆర్ అండ్ బి వాళ్ళు కానీ ఈ టిప్పర్లను ట్యాంక్బండ్ మీదకి రాకుండా చర్య తీసుకోవాల్సిందిగా మనవి.

# అయ్యప్ప స్వామి ఆపదలో ఉన్న వారిని ఎల్లప్పుడు కాపాడుతాడు



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామీ దేవాలయంలో శుక్రవారం రోజు అయ్యప్ప మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ గిర్కటి నిరంజన్ గౌడ్- దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు ఆ దేవదేవుడు హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి కృప వల్ల భూమండలం మీద ధర్మం న్యాయానికి విలువ ఉంది కాబట్టి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. కానీ సమాజంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే జీర్ణించుకోలేని కొన్ని కొంతమంది దుష్టశక్తులు ఎన్ని కుటిలపన్నాగాలు పండిన న్యాయం గెలుస్తుందన్నారు. కానీ నాకు కష్టం వచ్చినప్పుడు నా మిత్రులు శ్రేయోభిలాషులు నన్ను కష్టాల నుండి కాపాడాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.ఆ దేవదేవుడు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి నన్ను కాపాడారని అన్నారు అదేవిధంగా నా మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి భూచ్చిరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉడుగు మల్లేష్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి గురుస్వామి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి తడూరు పరమేష్, తొర్పునూరి నర్సింహా గౌడ్, సంగిశెట్టి శివ,సురకంటి శంకర్ రెడ్డి,సుర్వి మల్లేష్గౌడ్,బతరాజు యాదయ్య,చిన్నం బాలరాజు పెద్దగోని రమేష్ గౌడ్,సుక్క సుదర్శన్,బోరేం రాజశేఖర్ రెడ్డి,తిరందాస్ జగన్నాథం, బోడిగే బాలకృష్ణ కుంటల శశికాంత్,పల్సం రాజేష్,పాశం కృష్ణ,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, కొండమడుగు శ్రావణ్, పెంబర్ల గణేష్,మంద విజయ్ రెడ్డి,ఎస్ ఆర్ సి తేజశ్వర్,సిగ మహేష్ గౌడ్,మల్కాపురం నర్సింహా,చేవ్వాగోని మహేష్ గౌడ్, ఇమ్మడి ఈశ్వర్, పల్సం కిరణ్ గౌడ్,ఎం డి ముషీర్, తొర్పునూర్ మల్లేష్, మునుకుంట్ల సత్యనారాయణ, వాలందాస్ సతీష్ గౌడ్, క్యోలగూడెం వెంకటేష్, ఆరుట్ల లింగస్వామి, తొర్పనుర్ వెంకటేశం గౌడ్,గంట నరేంద్ర సాగర్, కానుగు శివ,రాఖేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# న్యూస్ రిపోర్టర్ కు ఆర్థిక సాయంఅందించినఅడ్లూరి

జగిత్యాల జిల్లా నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ అనారోగ్యంతో హైదరాబాద్ రెనోవ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ఐ న్యూస్ రిపోర్టర్ షఫీ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన వ్యక్తిగతంగా సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అట్టి ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులకు మంత్రి అందజేసారు.ఇటీవలే మంత్రి షఫీ హైదరాబాద్ రెనోవ ఆసుపత్రిలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూమీడియా మిత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని,అదేవిదంగా ఇటీవలే పిడుగుపాటుతో గాయాలపాలైన విద్యార్థికి కూడా అదేవిధంగా ప్రభుత్వం ద్వారా సుమారు 18 లక్షల రూపాయలు వారి వైద్యం కోసం అందించడం జరిగిందనీ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఫామ్ డెమో హౌస్ రైతులకు మార్గదర్శకంగా మారాలి: జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజాసంకల్ న్యూస్ నవంబర్/28



బూర్గంపాడుమండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో వ్యవసాయ ఆధారిత బహుముఖ ఆదాయ వనరులను గ్రామస్థులకు చేరువ చేయడం లక్ష్యంగా రూపొందించిన మోడల్ ఫామ్ డెమో హౌస్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం సందర్శించారు. సందర్శించారు.గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహంపై దృష్టి సారించి రూపొందించిన ఈ మోడల్ ఫార్మ్ జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ ప్రదర్శనగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపయోగంగా ఉన్న భూములను సక్రమ ప్రణాళికతో వినియోగిస్తే గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులు సృష్టించడం సాధ్యమవుతుందని అన్నారు. మొరంపల్లి బంజార గ్రామంలో 15 గుంటల నిరుపయోగ భూమిని ఉపయోగించి కూరగాయల సాగు, బంతిపూల పెంపకం, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం వంటి పలు విభాగాలను సమగ్ర ప్రదర్శన రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులు, మహిళా సంఘాలు, యువతకు ప్రత్యక్ష అవగాహన కలిగించడానికి ఈ మోడల్ ఫామ్ ఉపయుక్తంగా ఉండాలని తెలిపారు.కౌజు పిట్టలు మరియు చేపల పెంపకం కొరకు జిల్లా కలెక్టర్ అందించిన నమూనా ఆధారంగా ప్రత్యేక షెడ్‌ను నిర్మించడం పూర్తయ్యిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. షెడ్లు నీడ, గాలి ప్రసరణ, శుభ్రత, నిర్వహణ సౌకర్యాలను ప్రతిబింబిస్తూ రూపొందించబడినట్లు తెలిపారు. ఈ మోడల్‌ను ఆధారంగా తీసుకుని ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి విభాగాలను అభివృద్ధి చేయడానికి కలెక్టర్ సూచనలు ఇచ్చారు.ప్రస్తుతం ఈ మోడల్ ఫార్మ్ నిర్వహణను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. సి సి లీలావతి, వివో ఏ భారతీ సమన్వయంతో ఏపీఎం హేమంత్ ప?



# పైడిపల్లి అనిత కిషోర్ సర్పంచ్ పదవికి నామినేషన్

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ రాజకీయ రంగులతో కదిలిపోయింది.కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాలు యువత పెద్దలు అందరూ ఒకే శబ్దంగా జెండాలను ఊపుతూ అనిత కిషోర్‌కు అండగా నిలిచరు.కలకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అభ్యర్థిగా పైడిపల్లి అనిత కిషోర్ అధికారికంగా నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మహిళా నేతృత్వానికి తమ మద్దతు వ్యక్తం చేశారు.అనిత కిషోర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన మహిళా సాధికారత, యువత కోసం ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుంటానని తెలిపారు కలకోటను సేవాభావంతో ముందుకు నడిపేందుకు వచ్చిన ఈ అవకాశం గ్రామం మొత్తం సహకారంతో అభివృద్ధి వైపు దూసుకెళ్తుంది" అని ఆమె అన్నారు.పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఆమెతో కలిసి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల నియమాలని తప్పకుండా పాటించాలి



మధిర తహసిల్దార్ ఆర్ రాంబాబు..... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి.ఇట్టి దరఖాస్తు తో తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ను లేదా నాయబ్ తాసిల్దారును కలిసిన వెంటనే సర్టిఫికెట్ జారీ చేయబడును. ఏమైనా సాంకేతిక కారణాలతో సర్టిఫికెట్ జారీ చేయడంలో ఆలస్యం జరిగిన యెడల, నామినేషన్ పత్రం లోని " మూడవ భాగం లో " కుల ధృవీకరణకు సంబంధించి తాసిల్దారు తో కానీ నాయబ్ తాసిల్దార్ గారితో కానీ ధ్రువీకరణ చేసుకొనవలెను. నామినేషన్లు పూర్తి అయ్యేవరకు తాసిల్దార్ కానీ లేదా నాయబ్ తాసిల్దారు కానీ కార్యాలయంలోనే అందుబాటులో వుంటారు. కావున గమనించగలరు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి నిబంధనల మేరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలి.ముందస్తు అనుమతులు లేకుండా మీటింగ్ లు, రాజకీయ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించ రాదు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రూ. 50వేలకు మించి నగదును వెంట తీసుకువెళ్ల రాదు.తనిఖీల సందర్భంగా అదనపు నగదును గుర్తిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. కావున తగు జాగ్రత్త వహించగలరు. ముఖ్యమైన లేదా అత్యవసరమైన పనుల కోసం తీసుకు వెళ్లే నగదు కు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి.కావున ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ పౌరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా అధికారులకు సహకరించగలరని కోర నైనది



# ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో తలెత్తిన బ్యాంక్ ఏకౌంట్ సమస్యని తక్షణమే జిల్లా లెక్టర్ పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్లు వేసే సందర్భంలో నామినేషన్ పత్రానికి జతపరచవలసిన బ్యాంక్ అకౌంట్ ప్రక్రియ సమస్యాత్మకంగా మారిందని దందరగోళంగా తయారైందని అన్నారు ఎన్నికల అధికారులు నూతన బ్యాంక్ అకౌంటు కచ్చితంగా జత పరచాలని చెబుతుండగా బ్యాంకు మేనేజర్లు ఒకసారి గతంలో బ్యాంక్ ఎకౌంట్ ఉంటే నూతన బ్యాంక్ ఎకౌంటు ఇవ్వమని కుదరదని తగేసీ చెబుతున్నారని దీని కారణంగా బ్యాంక్ అకౌంట్ ని తీసుకోలేని పరిస్థితిలో పోటీ దారులు ఉన్నారని అన్నారు ఈ సమస్యకు పరిష్కారం ఏంటని స్థానిక ఎన్నికల అధికారులను ఎంపీడీవో అధికారిని అడగగా మాకేం సంబంధం లేదని చెబుతున్నారని అధికారులే మాకేం తెలవదానికి సమాధానం చెప్పడం అనేది సరైనది కాదని తక్షణమే ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి బ్యాంక్ అకౌంట్లో సమస్యను పరిష్కరించాలని బ్యాంకు మేనేజర్ల తోటి మాట్లాడాలని అన్నారు ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పడిగల వెంకట్, ఉపాధ్యక్షులు చన్న%శీ% మోహన్ పార్టీ మండల కోశాధికారి ఎస్కే జహీరుద్దీన్ భాష పార్టీ ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తి సీనియర్ నాయకులు గుర్రాల దుర్గ భవాని,కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

జగిత్యాల జిల్లా నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ వెలివాడలకు అక్షర దారులు వేసిన క్రాంతి దర్శి, సామాజిక విముక్తి దేశంలో నిజమైన మహాత్ముడు, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రములో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల్ల జలంధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ%శీ%లో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతలు ఉండకుండాఅందరు చదువుకొని జ్ఞానవంతులుకావాలని అందుకోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, మహాత్మాజ్యోతిబాపూలే గారనీ ఈసందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంఏర్పాటు లో విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చెయ్యడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కచ్చు కొమురయ్య,తాదూరి సత్యం, బలభక్తుల కిషన్, దేవరకొండ శ్యామ్, రజక సంగం అధ్యక్షులు కలకోట సత్యం,సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, సంగేమ్ కళ్యాణ్,ఆవుల ప్రవీణ్,జక్కుల శ్రీనివాస్ , జావీద్, సాతల తిరుపతి, ముదిరాజ్ సంఘ సభ్యులు ఐతరవేని వెంకటేష్, ఐతరవేని మధు, బోండ్ల నర్సయ్య, బోండ్ల కిరణ్, బోండ్ల తిరుపతి, బోండ్ల రాజయ్య, బోయపోతూ రాజేశం, తదితరులు పాల్గొన్నార




# నివాసాలమధ్యనూతన మద్యంషాపు ఏర్పాటును ఆపివేయండి

బెజవాడ రవి ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలో మద్యం షాపుల టెండర్లలో షాపులు దక్కించుకొన్న కొందరు కొత్తగా నివాసాల మధ్యలో షాపును ఏర్పాటుచేయడానికి చేస్తున్న ప్రయత్నంను మానుకోవాలని షాపు టెండర్ దారులను సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు తీవ్రంగాహెచ్చరించారు.ఇప్పుడు ఉన్న షాపుల స్థానాలలో కొత్త పాటదారులు పెట్టుకోవాలని ఆవిధంగా అధికారులు సూచించాలని ఒక వేళ కోతప్రదేశంలోనే పెట్టాలనుకుంటే ఊరికి దూరంగాపెట్టుకోండి తప్ప కొత్తప్రదేశాలలో అది జనావాసాల మధ్యలో పెట్టాలని చూస్తే అక్కడి ప్రజలను ముఖ్యంగా మహిళలను సమీకరించి పెద్దతున్న ఆందోళనకు పిలుపునివ్వాల్సివస్తుందని హెచ్చరించారు. ఎక్సయిజ్ అధికారులు కూడా కొత్తగా షాపులు వచ్చినవారికి చెప్పి సమస్య ఏర్పడకుండా చూడాలని బెజవాడ రవి కోరినారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం






ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవ వృద్ధుల ఆశ్రమంలో డాక్టర్ పెంటగట్ల మణికుమార్ వరలక్ష్మి కుమారుడు పెంటగట్ల పవన్ కళ్యాణ్ నాలుగవ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన మణికుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు పవన్ కళ్యాణ్ కిపుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం29
నవంబర్ 2025



## మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలోకాంగ్రెస్‌పార్టీలో చేరికలు

చౌటుప్పల్ న్యూస్:( ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన బర్రె రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి నగర్ గ్రామ సర్పంచ్ గా

### నామినేషన్ దాఖలు చేసిన కలమ్మ బుచ్చిరెడ్డి....

నల్గొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:28నల్గొండ మండలం రంగారెడ్డి నగర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ బలపరిచినఫకీరు కలమ్మ బుచ్చిరెడ్డి నేడు నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు వార్డ్ మెంబర్లు నామినేషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యమునా, రామ్ రెడ్డి సింగపంగా గోపాల్ సాయికుమార్,



చంద్రారెడ్డి సత్యనారాయణరెడ్డి మామిళ్ల సైదులు లక్ష్మీనారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి కోమల్ రెడ్డి రవికుమార్ రెడ్డి యాదవ రెడ్డి నర్సిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినచర్యలుతప్పవు

బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ :సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో




విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శుక్రవారం ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు వీడియోలు ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం,షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. క గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు.కాబట్టి సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని ఎస్సై వెంకన్న తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేశను గెలిపించండి

పులిపలుపులజి రాములుజి వలిగొండ నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల పరిధిలోని వేములకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు అన్నారు ఆయన శు క్రవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం ను పార్టీలకు అతీతంగా మంచి




మనసున్న అందరితో కలిసిమెలిసి ఉండే వెంకటేశంను గెలిపించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుదామని ఆయన అన్నారు



## టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ప్రకటింపు

నియామక పత్రాలు అందజేసిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజారోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : మహేష్ గౌడ్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్‌లు, జనరల్ సెక్రటరీలు, ఐదు జిల్లాల చైర్మన్‌లు సహా ఇతర కీలక పదవులకు నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్ మాట్లాడుతూ, మిగిలిన రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల నియామకాలను కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీలు పని చేస్తాయని స్పష్టం చేశారు. డాక్టర్ల సేవలకు అభినందనలు తెలిపిన మహేష్ గౌడ్ ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పేద ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్లందరికీ హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. సమాజంలో డాక్టర్లకు ప్రత్యేకమైన స్థానం ఉందని, మానవ జీవితానికి వైద్యుల సేవలు అత్యంత విలువైనవని ఆయన పేర్కొన్నారు. తాను కూడా డాక్టర్ కావాలని అనుకున్నానని, అయితే పరిస్థితుల వల్ల సాధ్యపడలేదని భావోద్వేగంగా వెల్లడించారు. నేటి సమాజంలో డాక్టర్ వృత్తికి అత్యంత ప్రాధాన్యత ఉందని, చదువుకున్నవారు రాజకీయాల్లోకి వస్తే పాలనలో నాణ్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి “ఒక రూపాయి డాక్టర్”గా ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేసిన మహేష్ గౌడ్, ప్రజాసేవకు డాక్టర్లు ఎప్పుడూ ముందుండాలని పిలుపునిచ్చారు. రోగాలను నయం చేయడమే కాకుండా సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కూడా డాక్టర్లు భాగస్వాములు కావాలని కోరారు.వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం గత ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మహేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా పలు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరోగ్య శాఖలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. డాక్టర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వైద్యులు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిర్ణయాలను గౌరవించి ఎంతోమంది డాక్టర్లు కాంగ్రెస్ కుటుంబంలో భాగం కావడం ఆనందకరమని పీసీసీ చీఫ్ తెలిపారు.ఆరోగ్య రంగానికి పటిష్ట ప్రణాళికలు : డా. రాజీవ్టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్ మాట్లాడుతూ, మెడికల్,హెల్త్ విభాగ కమిటీల నియామకాలు వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకున్న మంచి నిర్ణయమన్నారు. వైద్య రంగంలో నిర్మాణాత్మక ఆలోచనలతో పనిచేయడానికి అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సలహాలు, సూచనలతో వైద్య రంగంలోని అన్ని విభాగాల సిబ్బంది సంక్షేమం కోసం త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని ఆయన తెలిపారు. తనను ప్రోత్సహిస్తూ మార్గదర్శనం చేస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు







## బానోతు జ్యోతిని ఆదరించి సర్పంచ్ గా గెలిపించండి

చిట్టి మోదు నాగేశ్వరరావు బోనకల్ మాజీ ఎంపీపీ... ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ గ్రామపంచాయతీ జనరల్ మహిళకు కేటాయించడంతో గిరిజన కుటుంబానికి చెందిన బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోత్ కొండ సతీమణి బానోతు జ్యోతి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మోటమర్రి గ్రామానికి చెందిన బోనకల్ మండల మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు బానోతు జ్యోతి కి ఎన్నికల ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని బహుకరించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బోనకల్ గ్రామ ప్రజానీకానికి అనునిత్యం సేవ చేస్తూ ఎల్లవేళలా ప్రజలు అండగా ఉంటూ పేద ప్రజల అభివృద్ధి తన ధ్యేయంగా బానోతు కొండ పయనిస్తున్నారని ప్రతిరోజు ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండదండగా ఉంటున్నటువంటి వ్యక్తి బానోతు కొండా అని ఇలాంటి అభ్యుదయ భావాలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదరించి బోనకల్ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్సై యుగంధర్ గౌడ్

వలిగొండ నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి సర్పంచ్ ఎన్నికల దృశ్య వలిగొండ మండల పరిధిలోని అరూరు చిత్తాపురం వేములకొండ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎస్ఐ యుగేందర్ గౌడ్ సందర్శించారు సర్పంచ్ ఎన్నికలను అన్ని గ్రామాలలోని ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల నిబంధనలను ఎవరు ధిక్కరించిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు



## దీక్షా దివస్” కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ నవంబర్ 28 ( ప్రజా గొంతుక ) గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగా ణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతి ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివస్ ను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పట్లో పెళ్లిశుభకార్యాలకు ముహూర్తాలు లేనట్టే.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/28మొదలైన శుభముహూర్తాల కష్టాలు83 రోజులపాటు విరామం.పురోహితులు జిల్లేపల్లి గోవర్ధన చార్యులుపెళ్లి చేసుకోవాలనుకునే జంటలకు, గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాలు చేపట్టే వారికి ముహూర్తాల



కష్టాలు మొదలయ్యాయి. దాదాపు 3 నెలల వరకూ మంచి ముహూర్తాలే లేవంటున్నారు పురోహితులు బ్రహ్మశ్రీ జిల్లే పెళ్లి గోవర్ధన చార్యులు.. గురువారం ఆయన మాట్లాడుతూ వివరాలు వెలడించారు.ఇందుకు కారణం శుక్ర మూఢమే అన్నారు 2026 ఫిబ్రవరి 18 వరకూ మంచి రోజుల కోసం వేచి చూడాల్సిందేనని చెప్తున్నారు. మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి మాఘ మాసం బహుళ అమావాస్య వరకు.. అంటే నవంబర్ 26 నుంచి ఫిబ్రవరి 17 వరకూ 83 రోజులపాటు మౌఢ్యమి ఉంటుందని, తెలిపారు అప్పటి వరకూ శుభ ముహూర్తాలు లేవని పేర్కొన్నారు. గురు, శుక్ర గ్రహాలు సూర్యుడికి దగ్గరగా వచ్చే కాలాన్ని మూఢంగా పరిగణిస్తారు అన్నారు. ఈ సమయంలో రెండు గ్రహాలు బలంగా ఉండవని, అందుకే వివాహం, నూతన గృహప్రవేశం, విగ్రహ ప్రతిష్ఠలు వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. కాగా.. తప్పనిసరిగా చేసే పనులు, నిత్యకర్మలకు మూఢమి వర్తించదని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండేవి. ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాల్స్ ఏవీ ఖాళీ ఉండేవి కాదు. కానీ ఈసారి మాఘమాసంలో మూఢమి ఉండటంతో పెళ్లి ముహూర్తాలు కూడా లేక బుకింగ్స్ లేవని ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వాపోతున్నారన్నారు . పెళ్లి ముహూర్తం కోసం మూడు నెలలు ఆగాలి. అన్నారు మూడాల కారణంగా ఈ 83 రోజులపాటు పురోహితులకు భజంత్రీలకు గడ్డు కాలమేనని చెప్పవచ్చు అని పేర్కొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సాధిద్దాం..

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు,గ్రామ పెద్దలు, యువజన సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోగు వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్, బృంగి హరికృష్ణ మాజీ ఏఎంసీ చైర్మన్,జానకిరామ్ మాజీ సర్పంచ్, బాలకృష్ణ మాజీ ఎంపిటిసి,గౌడ సంఘం అధ్యక్షులు,పీరంపల్లి రాజు రైతు సమితి మాజీ అధ్యక్షులు, నాగని వెంకట్ రాములు ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు, గాదె మైపాల్ బిజెపి జిల్లా నాయకులు,కాటన్ పల్లి అంజిలయ్య బిజెపి సీనియర్ నాయకులు,చిన్నయ్య చారి విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు,జెట్టిగల్ల వెంకటయ్య మిషన్ భాగీరథ అధ్యక్షులు,నాగని బిచ్చయ్య బారాస సోషల్ మీడియా కన్వీనర్, శ్రీనివాస్ రాథోడ్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షులు,గుడాల వెంకటేష్ బిజెపి మండల అధ్యక్షులు,ఘనపూర్ రాఘవేంద్ర చారి విశ్వబ్రాహ్మణ మండల నాయకులు,భూరకొండ సత్యం, లక్ష్మణ్,దొమ్మరి రాములు,ఎండీ హుస్సేన్,బండ వెలికిచర్ల వెంకటయ్య,ఇప్పాయిపల్లి రేవంత్, మరియు పత్రికా సోదరులు వినోద్, దొరేపల్లి శ్రీనివాస్,కామన్ పల్లి శ్రీనివాస్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించినబిఆర్ఎస్పార్టీనాయకులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 28 ( ప్రజా గొంతుక )భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేషంగా కృషి చేసి, సమసమాజ స్థాపనలోభావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసి) పరిధిలోని బాచుపల్లి సాయి నగర్ లో మహాత్మా పూలే విగ్రహానికి నిజాంపేట్మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్.ఎం.సి. బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు సాంబశివరెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మహాత్మా పూలే ఆశయాలను, ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అప్పుడే ఆయనకు సరైన నివాళులు అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం చంద్రయ్య,రామ్ నరసయ్య, ఆంజనేయులు, కురుమూర్తి, నర్సింగ్, నాయకురాలు భారతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి ఎన్నికలపై అవగాహన సదస్సు





ఎంపీడీవో రామకృష్ణ నాయక్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ ప్రభుత్వ అధికారులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారులు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా సంసిద్ధులు కావాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే పోలింగ్ సెంటర్లలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని మూడో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి,ఎంపిఓ హబీబ్ అహ్మద్,ఏపీఓ చంద్రశేఖర్,ఏఇ. మణికుమార్,ఎంపిఈ భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోఆదివాసి ఆధ్వర్యంలో తొలి నామినేషన్ వేయడం జరిగింది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/28అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీ లో గల వదవ జనరల్ వార్డులో మన అశ్వాపురం మండలం ఆదివాసి జేఏసీ ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్ నామినేషన్ సీనియర్ ఆదివాసి నాయకులు తంగెళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను అశ్వాపురం మండలం విశలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు పాయం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు అశ్వాపురం మండలంలో ఆదివాసి చేసే ఆధ్వర్యంలో జేఏసీ తరఫున మొదటి నామినేషన్ వేయడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ కన్నం సాహెబ్





ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ మధిర మండలం తొండలగోపారం గ్రామపంచాయతీలో రెండవ రోజు నామినేషన్ లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ కన్నం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి వానిరెడ్డి రవికుమార్ చేబ్రోలు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొప్పిళ్ళ వీర వెంకయ్య కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల ప్రవీణ్ కాశి బోయిన రామకృష్ణ పింగళి శ్రీనివాసరెడ్డి సుంకర రామారావు చేబ్రోలు నారాయణ షేక్ ఉద్దండు షేక్ బికారి సాహెబ్ షేక్ నాగులు మీరా షేక్ నాగుల భాషా చేబ్రోలు సాంబయ్య తలుపుల లక్ష్మయ్య మేడేపల్లి శివకృష్ణ బొప్పిళ్ళ రాంబాబు మేడేపల్లి మాధవరావు పగడాల సురేష్ మహిళ్ళ నరేష్ పెనరబుల వెంకటేశ్వర్లు ఉప్పెల్లి కుమార్ కాశి బోయిన సీతయ్య బాబు చేబ్రోలు హనుమంతరావు చేబ్రోలు అనిల్ చేబ్రోలు చంద్రశేఖర్ చేబ్రోలు రాము తదితరులు పాల్గొన్నారు.



# -మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

-మల్దకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో -జోగులాంబ గద్వాల జిల్లా జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం కమిటీ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు జ్యోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు పూలే 1827లో సతారా జిల్లాలో హిందూ మాలి కులానికి చెందిన కుటుంబంలో జన్మించారు. మాలి లు సాంప్రదాయకంగా పండ్లు మరి యు కూరగాయల పెంపకందా రులుగాపనిచేసేవారు.సావిత్రిబాయి పూలే మరియు ఆమె భర్త భారతదేశంలో మహిళా విద్యలో మార్గదర్శకులు. 1848లో, వారు పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసంలో బాలికల కోసం వారి మొదటి పాఠశాలను స్థాపించారు, దీనిని భిడే వాడ అని పిలుస్తారు. తరువాత, ఆమె 1873లో సత్యశోధక్ సమాజ్ (సొసైటీ 'సత్య అన్వేషకుల సంఘం')ను సహ-స్థాపించి, దాని మహిళా విభాగానికి నాయకత్వం వహిం చింది..1888 మే 11న మహారాష్ట్ర సామాజిక కార్యకర్త విఠల్‌రావు కృష్ణజీ వండేకర్ పూలేకు మహాత్మ బిరుదు ఇచ్చారు. ఆయన కృషి ప్రధానంగా అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన, మహిళల విముక్తి మరియు సాధికారత, హిందూ కుటుంబ జీవితాన్ని సంస్కరించడం వంటి వాటికి సంబంధించినది.ఈ కార్యక్రమంలో.జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా,జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా ఉపా ధ్యక్షు లు తిరుమల్,జార్జి రెడ్డి పిడిఎస్యు గట్టు మండల అధ్యక్షులు స్టీఫెన్ సన్,జార్జి రెడ్డి పిడిఎస్యు గట్టు మండల ప్రధాన కార్యదర్శి రాజు,జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం సభ్యులుదేవేంద్ర, ముకేష్, ఇమానేయల్ పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, లింగాపూర్, తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ, మ్యాదరిపేట, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి, దండేపల్లి, కన్నేపల్లి, గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్ గ్రామాలకు దండేపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటల లోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్సెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ క్రీడలకు వేదికైనా కొత్తగూడం ఏరియా

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 28/ కొత్తగూడెం: ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు లీగ్ కమ్ నాకౌట్) కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం (రుద్రంపూర్)లో నవంబర్ 28, 2025 న ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు 3 రోజులు నవంబర్ 28 నుండి 30, 2025 జరుగనున్నాయి. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లను ఎగురవేసి ఈ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు. అధ్యక్షత నిర్వహించిన ఈ క్రీడల్లో ముఖ్యఅతిథి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని, క్రీడలు శరీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని ముఖ్య అతిథి శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ పోటీలలో కోల్ ఇండియా పరిధిలోని 8 బొగ్గు సంస్థల జట్లు పాల్గొంటున్నాయి: సింగరేణి, భారత్ కుకింగ్ కోల్ ఇండియా, సెంట్రల్ కోల్ ఫ్ ఇండియా లిమిటెడ్,ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్,నార్దరన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్,సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్,మహానది కోల్‌ఫీల్డ్స్,వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ పాల్గొన్నాయి.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పి%ప), ఎం.తిరుమల రావు (ఈ%ఎం), యూనియన్ నాయకులు కే.రాజ్ కుమార్ (ఏఐటియుసి), శ్రీ సి.త్యాగరాజన్ (ఐఎన్‌టియుసి), మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం29 నవంబర్ 2025



## పాంబండదేవస్థానంహుండీలెక్కింపు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీ లెక్కించగా రూపాయలు 1,71,536-/- అక్షరాల లక్ష డెబ్భై ఒక్క వేయి ఐదు వందల ముప్పై ఆరు రూపాయలు వెలుపడ్డాయని దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మరియు దేవస్థానం కార్య నిర్వాహణఅధికారి జి.బాల నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఈవో శాంత కుమార్,దేవాలయ అర్చకులు దశరథం,పాండు శర్మ, కమిటీ సభ్యులు,సాంబశివ సేవ సమితి సభ్యులు,దేవాలయ సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



పి ఆర్ టి యు డిమాండ్....
ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షను విరమింప చేసిన ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డిఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెన్షనర్స్ బకాయిలు, పెండింగ్ డి ఏ లును విడుదల చేయాలనిపి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పి ఆర్ టీ యు ఖమ్మం జిల్లాశాఖచేపట్టిన 30 గంటల నిరాహార దీక్ష శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముగియడం తో ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి దీక్షలో కూర్చున్న ఉపాధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు.జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన దీక్ష ముగింపు కార్యక్రమం లో ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు అవుతున్న ప్పటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం శోచనీయమని, ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు.ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెన్షనర్స్ బకాయిలు, పెండింగ్ డి ఏ లు విడుదల పి ఆర్ సి ఏర్పాటు, సీపీస్ రద్దు తదితర సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులను కలిసి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసా మని, నెలకు 700 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా నిధులు విడుదల చేయక పోవడం తోఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురయ్యారనిదాని పర్యవ స్థానమే ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షని పేర్కొన్నారు.టెట్ సమస్యకు కూడా త్వరలోనే పరిష్కారం లభిస్తుందని, చైల్డ్ కేర్ లీవ్ మొత్తం సర్వీస్ కి వర్తించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.దీక్ష విరమణ కార్యక్రమం లో పి ఆర్ టీ యు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డిపి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మోతుకూరి మధు కె వెంకట నర్సయ్య ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు, ఏ ఐ యఫ్ టీ ఓ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ మాసపత్రిక సబ్ ఎడిటర్ కేవీ రమణ ఎడిటోరియల్ సభ్యులు జీవీ రమణ అసోసియేట్ అధ్యక్షులు జి విజయ్ అమృత్ కుమార్ ఆర్ బ్రహ్మా రెడ్డి రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు రెబ్బా శ్రీనివాసరావు ఎస్.కె మదార్ టీ హుస్సేన్ జిల్లా బాధ్యులు టీ రత్న కుమార్ సిహెచ్ వి రవికుమార్ డి వినోద్ కుమార్ జి కిరణ్ కుమార్ సుదర్శన్ ఎస్.కె చాంద్ బేగం మహబాద్ కొత్తగూడెం సూర్యాపేట జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 29/11/2025నర్సంపేట, వరంగల్ జిల్లా



రేపు 29న 'దీక్షా దివాస్' ఘనంగా నిర్వహించాలి- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా 'దీక్షా దివాస్'భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశానుసారం., 29 నవంబర్ , 2025 రోజున 'దీక్షా దివాస్'కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు.దశాబ్దంన్నర క్రితం, పార్టీ అధినేత కె.సి.ఆర్ గారు 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.




## ఫ్యాబ్రికేషన్ కార్మికులకి రావలసిన వేతనం ఇప్పించిన నాయకులు రవి

కుత్బుల్లాపూర్ నవంబర్ 28 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి లో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ కిషోర్ దగ్గర రాహుల్, మంతోష్ ,అనే కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ దగ్గర పని చేసేవారు.కొన్ని అనివార్య కారణాలవల్ల జూన్ నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ కాంటాక్ట్ కిషోర్, వేతనం ఇవ్వడం లేదని కార్మికులు ఇద్దరు ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం జూన్ నెల వేతనం కార్మికులుకు ఇద్దరికీ కలిపి రావాల్సిన వేతనం 50000/- "యాభై వేల" రూపాయలు" ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ కాంటాక్ట్ ఓనర్ కిషోర్ నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు రాహుల్, మంతోష్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ కాంట్రాక్టర్ కిషోర్ దగ్గరికి వెళ్లి పలుమార్లు చర్చించి రాహుల్, మంతోష్, మొత్తం రావాల్సిన వేతనం, 50000/- వేల రూపాయలు ఇప్పించారు. ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



### అల్లాడుతున్న అన్నదాత :: పట్టించుకోని అధికారులు.

## "రైతుల పక్షాన గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్"

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)నవంబర్28::మద్దూరు(దూల్మిట్ట) మండలంలోని జాలపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్లో బార్దాన్లు రాక గ్రామ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోకుండా వడ్ల కొనుగోలు చేయక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, చెమట ఓడ్చి కష్టపడే అన్నదాతల అరిగోస అధికారులకు కనబడడం లేదా అని, జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. శుక్రవారం వారు ఐకెపి సెంటర్ ని సందర్శించి, రైతుల పక్షాన వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారని, అధికారులకు గ్రామ రైతులు ఫోన్ చేసిన స్పందించడం లేదని, వారికి 24 గంటల్లో బార్దాన్ ఇప్పించాలని రైతుల పక్షాన మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్ అధికారులను డిమాండ్ చేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ తక్షణమే రైతులకు బార్దాన్లు ఇప్పించాలని ధాన్యం కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్ వెంట జాలపల్లి గ్రామ రైతులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన సంజయ్ బాబు



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి నియమితులైన చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన పాశం సంజయ్ బాబు. ఈ సందర్భంగామంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలవడం జరిగింది. సంజయ్ బాబు మాట్లాడుతూ రెండవ సారి జిల్లా అధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని పాశం సంజయ్ బాబు తెలిపారు.



## మండల పరిధిలో నామినేషన్లు వెయ్యడం జరిగింది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/28కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు.జగ్గారం గ్రామపంచాయతీ నుండి మిట్టగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు మెంబర్లుగా నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఒకటో వార్డు గాను ఊకే జయ రెండో వార్డు తాటి రాంబాబు మూడో వార్డు నూకల సంపత్ తొమ్మిదో వార్డు సోడే నరసింహారావు ఈ నామినేషన్ల కార్యక్రమంలో మాదినేని రాంబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ పోటీ చేసినటువంటి అభ్యర్థి సోడే వెంకటేశ్వర్లు సోడే బిక్షమయ్య గడల సత్యనారాయణ కోటి రమేష్ వెంపటి పుల్లయ్య బాలినమల్లేష్ యాదవ్ ముప్పావు రామారావు వేముల విజయ్ దూదిమెట్ల లింగన్న రావుల వీరయ్య నెట్టెం కోటేశ్వరరావు గోగినపల్లి వీరయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గతిని మార్చిన" దీక్షా దివస్"



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 29-11-2025 ఉదయం 9:00 గంటలకు చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో "దీక్షా దివస్ "ను కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,పిలుపునిచ్చిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న గారు మాట్లాడుతూ , చరిత్రలో నిలిచిపోయేది దీక్షా దివాస్.తెలంగాణ సాహిత్య%-%సాంస్కృతిక పునరుజ్జీవనానికి కొత్త ఊపిరి ఇచ్చిన నాయకుడు కెసిఆర్. దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం మెడలు వంచి తెచ్చిన అజేయ శక్తి కెసిఆర్.తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్.స్థానిక సంస్కృతి, జానపదం, బతుకమ్మ, బోనాలకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నతుడు కెసిఆర్.తెలంగాణ స్వరాష్ట్ర పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిక్సూచి నాయకత్వం - కెసిఆర్ ది అని అన్నారు..కావున సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు,మండల కమిటీ సభ్యులు, మండల క్లస్టర్ బాధ్యులు. మాజీ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి .మాజీ ఎంపీపీ. మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ మెంబర్లు. అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు. గ్రామ కమిటీ సభ్యులు. పార్టీ నాయకులు. కార్యకర్తలు, యూత్ నాయకులు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. పార్టీ కుటుంబ సభ్యులు... విజయవంతం చేయాల్సిందిగా మనవి..నోట్ : ప్రెస్ మిత్రులు తప్పక హాజరుకాగలరు మనవి.మీ బాల్నే వెంకన్నమండల పార్టీ అధ్యక్షుడు చెన్నారావుపేట మండలం.



## సీఎం సభస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 5, 2025 రోజున సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైన నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , నర్సంపేట పట్టణంలోని పాఖాల రోడ్డులో మెడికల్ కాలేజీ ఆవరణలోని స్థలాన్ని బహిరంగ సభ కోసం పరిశీలించారు. అదే విధంగా మరో రెండు స్థలాలను కూడా పరిశీలించారు.కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి,ఆర్డీఓ ఉమారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు చింతల భూపాల్ రెడ్డి



మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,బి వెంకట్, జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు చౌటుప్పల్ న్యూస్ '(ప్రజా గొంతుక) అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల ఎమ్మెస్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి తనదైన స్వచ్ఛమైన పాలనతో చౌటుప్పల్ అభివృద్ధిలోనూ ఎంపీటీసీగా గాను తనదైన ముద్రవేసి ప్రజారాజకంగా పాలన సాగించిన మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడం జరిగింది.మానవ జీవితంలో పుట్టుక చావు సహజమే అయినప్పటికీ ప్రజా ఉద్యమ నాయకులు చనిపోతే ప్రజా ఉద్యమాలకు వర్గ పోరాటాలకు నష్టదాయకమన్నారు. చింతల భూపాల్ రెడ్డి చౌటుప్పల పట్టణంలో యువకుల పట్ల ఎనలేని పట్టుదలతో పని చేశారని అన్నారు.ప్రజా నాయకుడిగా ప్రజాప్రతినిధిగా రైతు నాయకుడిగా ఎదిగి చౌటుప్పల ప్రాంత ప్రజలకు సేవలు అందించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ చౌటుప్పల్ లాంటి బలమైన ఉద్యమ కేంద్రంలో పార్టీ నిలబెట్టడానికి భూపాల్ రెడ్డి కృషి చేశారని,కందాల రంగారెడ్డి మృతి తర్వాత పార్టీని నిలబెట్టిన ముఖ్య నాయకుల్లో భూపాల్ రెడ్డి అన్నారు.సమాజంలో కొనసాగుతున్న దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధనికా, పేద, తేడాలేని ,సమాజ నిర్మాణం కోసం మతసామరస్యానికి స్త్రీ ,పురుష,అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం మార్క్సిస్టు పార్టీ చేపడుతున్న పోరాటంలో భూపాల్ రెడ్డి పాత్ర గొప్పదని అన్నారు. మరిన్ని వర్గ పోరాటాల ద్వారానే భూపాల్ రెడ్డి ఆశలను నెరవేరుస్తామని అన్నారు.అందుకు కార్యకర్తలు సిపిఎం నిర్వహించే ప్రజా పోరాటాలు పాల్గొని భూపాల్ రెడ్డి ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు.మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ. మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన భూపాల్ రెడ్డి ప్రజా ఉద్యమాన్ని ఉన్నతంగా నిలబెట్టడంలో అద్వితీయమైన పాత్ర చిన్నతనం నుండి వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితులై కందాల రంగారెడ్డి చౌటుప్పల్ పరిసర ప్రాంతంలో నిలిచిన సిపిఎం ఉద్యమాన్ని తర్వాతి కాలంలో తన భుజాల పైకి ఎత్తుకొని రైతు కూలీ కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. యువత పడుతున్న సమస్యలపై యువకులను చైతన్యం చేసి అనేక యువజన పోరాటాలను నిర్వహించారని అన్నారు. చౌటుప్పల్ మండలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషించాడు అని అన్నారు. గ్రామాల్లో దాడులు నిర్బంధాలు జరుగుతున్న సందర్భంలో వారికి ధైర్యాన్ని ఇచ్చి రాజకీయ శత్రువులకు సింహం స్వప్నంగా మారాడని అన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని బహుజన ప్రజా నాయకుడు చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. ఈ ప్రాంతంలో తాగు, జలాలు సాధించడంలో భూపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో నీటి సమస్య ఉన్న అప్పుడు తన సొంత పొట్టకు వచ్చిన పంటను సైతం ప్రక్కన పెట్టి ప్రజల దాహార్తి తీర్చడానికి తన సొంత బోరును సైతం గ్రామ ప్రజలకు అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం ,బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మర్రి రామ్ రెడ్డి ,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్ ,దండా అరుణ్ కుమార్ ,ఉస్కాకుల శ్రీను, పల్లె మధు, భూపాల్ రెడ్డి కుమారుడు విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, అంజమ్మ, లక్ష్మమ్మ ,లలిత, భాగ్యలక్ష్మి ,యాకూబ్ రెడ్డి, నర్సిరెడ్డి ,రేహాన్స్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.



# దశదిన కర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ డివిజన్ సాక్షి టీవీ రిపోర్టర్ రవీందర్ అమ్మ గారి దశదిన కర్మలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్,20వ వార్డు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఏ.ఎల్ లో పూలే వర్ధంతి వేడుకలు



బాలానగర్ నవంబర్ 28 ( ప్రజా గొంతుక )హెచ్.ఏ.ఎల్ ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ హెచ్.ఏ.ల్ పరిశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ను ఆదర్శనంగా తీసుకుని యువత సమాజానికి బడుగు బలహీన వర్గాల కు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. పూలే విద్య యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకొని తన భార్య అయిన సావిత్రి భాయ్ పూలే కు విద్య ను నేర్పించి ఆమె ద్వారా పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతో మంది మహిళాలకు విద్యను అందించిన గొప్ప దంపతులుగా చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు, హెచ్ ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్,ఓబీసీ సీనియర్ లీడర్ అడ్వైసర్ రాంచంద్రయ్య, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మరియు కన్వీనర్ కె. వేంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, చంద్రరావు నాయక్, ఏస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ఎస్. టి. అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్,సుబ్బయ్య, జీవన్, యశ్వంత్,జయశ్రీ, శాంతి, పల్లవి, భాగ్య, తిమ్మయ్య,భాస్కరావు,తమ్మడి మహేందర్,క్రాంతికుమార్, చలం, జోగారావు,నాగేశ్వర్ రావు,లక్ష్మణ్, ఉప్పలయ్య, విజయ్,సురేష్,ఆంజనేయులు,మహేందర్,కిషన్ నాయక్, బాబీ, కృష్ణబాబు, నాగార్జున,ప్రవీణ్,వెంకటపతి,అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు, వివిధ అసోసియేషన్స్ నాయకులు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి.




జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి. కెజికెఎస్ రాష్ట్ర నాలుగో మహాసభలో కెజి కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ సూర్యాపేట పురవీధులలో కదం తొక్కిన కల్లుగీత కార్మికులు

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 28)సూర్యాపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇస్తామని ప్రకటించిన హామీలు అమలు చేయకపోతే రేవంత్ ప్రభుత్వానికి చెయ్యి ఇవ్వడం ఖాయమని తెలంగాణ కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ ఆరోపించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు అన్నారు. కల్లు గీతకార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ ను 2000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచుతా అని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచలేదన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎక్స్గ్రేసియా 5 లక్షలు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెలరోజుల్లోనే 10 లక్షల కు పెంచుతామని చెప్పిన రేవంత్ మాట తప్పారని మండిపడ్డారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు నిక్కర్ లో 25% వాట కల్పించాలన్నారు. మల్లన్న సాగర్ ముప్పులో కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణంతో పాటు, వృత్తి, ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రములో రోజుకొక గ్రామంలో కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు మీద పడి చనిపోతున్నాడని వారిని కనీసం పరామర్శించే తీరిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి స్కీములు ప్రవేశపెట్టలేదన్నారు. నిత్యం స్వదేశీ వస్తువులను వాడాలని చెప్పే బిజెపి నాయకులు స్వదేశీ కల్లును, నీరాను ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తుల లాభాల కోసం తప్ప కల్లుగీత కార్మికుల సంక్షేమం వీరికి పట్టదు అన్నారు. కల్లును ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు. ప్రతి సొసైటీకి 20 లక్షలు నిధులు కేటాయించాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాలకు పూల మాలలు వేసి దండాలు పెడుతున్న పాలకులు సర్వాయి పాపన్న వారసులైన కల్లుగీత కార్మికుల సంక్షేమాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్టు ఇవ్వాలి. కెజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కల్లు గీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేసియాలు వెంటనే చెల్లించాలన్నారు. మీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ నెలకొల్పాలన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీతా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు. పాటల సిడి ఆవిష్కరణ... తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ రచించిగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్ ఆలపించిన " మోకు పైలం మోయి గౌడ బింకి పైల మోయి గౌడ" అనే పాటల సిడిని హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్, సందీప్, శ్రీకాంత్ ఆలపించిన గేయాలు కల్లుగీత కార్మికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తొట్ల మల్సూర్ స్మారక జ్యోతి అందజేత కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత తొట్ల మల్సూర్ స్వగ్రామమైన నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామం నుండి తీసుకువచ్చిన స్మారక జ్యోతిని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ కు సభా వేదికపై అందజేశారు. కదం తొక్కిన కల్లు గీత కార్మికులు... తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బాలాజీ రైస్ మిల్ నుండి వేలాది మంది కల్లుగీత కార్మికులు మోకు, ముస్తాబులు, తాటి,ఈత కొమ్మలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. డప్పు మోతలతో సూర్యాపేట పురవీధుల్లో ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో అగ్రభాగాన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర తో పాటు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చౌగాని సీతారాములు, బోలగాని జయరాములు బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బొల్లె వెంకట మల్లయ్య, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, పామన గుండ్ల అచ్చాలు, ఉష గాని వెంకట నరసయ్య, బండ కింది అరుణ్, గౌరీ అంజయ్య, జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్య, బైరు వెంకన్న గౌడ్, ట్రైసన్ శ్రీను, ఉయ్యాల నగేష్, మడ్డి అంజిబాబు, బత్తుల జనార్ధన్, తుమ్మల సైదయ్య, అబ్బ గాని బిక్షం, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, నోముల వెంకన్న, జెర్రిపోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచు ఎన్నికల కోసం సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.

డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్..
డిసెంబర్ 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం..
డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్..
డిసెంబర్ 4న ఆదిలాబాద్..
డిసెంబర్ 5న నర్సంపేట..
డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం29
నవంబర్ 2025

# నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షలతో నాలాల విస్తరణ పనులు వేగవంతం :ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వరదముప్పును శాశ్వతంగా తగ్గించే దిశగా భారీ స్థాయిలో చేపడుతున్న నాలాల విస్తరణ, వరద నీటి కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి, దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ సర్కిల్ డీసీ,ప్రశాంతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా వరదలతో ఇబ్బందులు పడుతున్న లోతట్టు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం కల్పించే ధ్యేయంతో నాలాల విస్తరణ, ఆర్ సి సి డ్రైన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలం లోపే అన్ని పనులు పూర్తయ్యేలా యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులను సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నీటి ప్రవాహానికి అనుగుణంగా సరైన లెవెల్స్‌ను నిర్ధారిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎస్ ఎన్ డి పి ఫేస్%–%2లో శేరిలింగంపల్లిలో మంజూరైన ప్రధాన పనులు:గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ %–% దుర్గం చెరువు:రూ.11.55 కోట్లు %– =జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణంజనార్ధన్ హిల్స్ కాలనీ %–% యూరో కిడ్స్ స్కూల్:రూ.13.86 కోట్లు %–% వరద నీటి కాలువ నిర్మాణంగురునాథం చెరువు %–% పటేల్ చెరువు:రూ.6.80 కోట్లు %– =జజ% బాక్స్ డ్రైన్పటేల్ చెరువు %–% గంగారాం చెరువు:రూ.18.92 కోట్లు %– =జజ% బాక్స్ డ్రైన్నల్లగండ్ల చెరువు %–% బిహెచ్ఈఎల్ చౌర%ఱ%స్తా గ్యాస్ గోదాం నాలా వరకు:రూ.28.45 కోట్లు %–% ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నాలాల విస్తరణ పనులలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు, డీఈ.ధీరజ్, నాయకులు గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కెవి.రావు, హరి కృష్ణ, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి సేవలో పీఠాధిపతులు



.. ఘనంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలుఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వివిధ మఠాల పీఠాధిపతులు హాజరై శ్రీ తిమ్మప్ప స్వామి సేవలో తన్మయులవుతూ భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్నారు. ఈనెల 25 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శుభూదేంద్ర తీర్థులు పాల్గొని బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. రెండవ రోజు విద్యాసింధు మాధవ తీర్థులు, హరిద్వార్ శ్రీ భైరవి అమ్మవారు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. మూడవరోజు సోది వాది రాజమఠం పీఠాధిపతులు శ్రీ విశ్వ వల్లభ తీర్థులు దేవాలయానికి వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి మల్దకల్ క్షేత్ర మహిమ గురించి వివరించారు. దేవాలయానికి రానున్న ఉడిపి పలిమార్ మఠాధిపతులుమల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి నాలుగవ ఈరోజు శుక్రవారం సాయంత్రం శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు విచ్చేయనున్నారు. శనివారం జరిగే కార్యక్రమంలో విద్యా మాన్య విద్యా వేద పాఠశాలను కావేరీ భాయ్ సేతు రామారావు స్మారకార్థం వారి కుమారుడు పట్వారి ప్రహ్లాద రావు పద్మావతి సొంత పట్టా స్థలంలో భవనం నిర్మించి రామ లక్ష్మణ సీత ఆంజనేయ స్వామి సమేతంగా, కృష్ణా రుక్మిణి పద్మావతి విగ్రహ దాతలచే సేకరించి స్వామీజీకి భవనం పూర్తిగా స్వాధీనపరచడం జరుగుతుంది. విగ్రహ దాతలు మల్దకల్ పి అరవిందరావు విజయమ్మ, గద్వాల గోవిందరావు సావిత్ర భాయ్ దంపతులు ఇవ్వడం జరిగింది. రమేష్ ఆచారి ఆధ్వర్యంలో దాతలచే సేకరించిన శిలా ప్రహరీ నిర్మాణానికి పశ్చిమ శిలా ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు స్వగృహంలో శ్రీ మూలరాముల పూజలు చెరిపి తీర్థం ప్రసాదాలు భక్తులకు అందజేయబడతాయని వారు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి.



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రజా స్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయు తంగా,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరిం చాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171–%ూ% ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171–%దీ% ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171–%జ% ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించబడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171–%జు% మరియు 171–%ఫ్% ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.



# ఎస్సారెస్పీ కి,సూర్యాపేట జిల్లాకు బి.యన్.రెడ్డి పేరును నామకరణం చేయాలి

ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 28)సూర్యాపేట: శ్రీరాంసాగర్ రెండో దశ కాలువకు, సూర్యాపేట జిల్లాకు మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు ను నామకరణం చేయాలని ఎం సిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మోరపాక ఉగ్రయ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి శ్రీరామ్ సాగర్ కాల్వ కోసం అనేక పోరాటాలు నిర్వహించి అసెంబ్లీ పార్లమెంటులో ఆందోళన చేసి. ఆనాడు చంద్రబాబు నాయుడు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, కడియం శ్రీహరి, లకు అనేకసార్లు ఉత్తరాలు రాసి 1996 మార్చి ఆరో తారీఖున మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యులు భీమి రెడ్డి నరసింహారెడ్డి, చంద్రబాబు నాయుడుతో స్వయంగా దగ్గర ఉంది తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించిన శ్రీరామ్ సాగర్ ప్రదాత భీమిరెడ్డి తెలిపారుఈ సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ జిల్లాకు శ్రీరామ్ సాగర్ కాలువకు పేరు పెట్టేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి కాలువకు పేరు పెట్టేంత వరకు పోరాటం చేస్తామని అందుకు వామపక్ష పార్టీల నాయకులను అఖిలపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న మాట్లాడుతూ రైతులకు పండించిన పంట గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారని ఇటీవల వచ్చిన తుఫానులో అనేకమంది రైతులు నష్టపోయారని వారికి ఈనాటికి కూడా నష్టపరిహారం అందలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నలుగురి రమేష్ బచ్చు కోటయ్య, శ్రీ రామోజీ, ఉమేష్, నక్క శ్రీనివాస్, లింగంపల్లి రాజు, ఓంకార్, కందుకూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు అంతా సైన్స్ దే

డాక్టర్ అందె సత్యం ఘనంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలుప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 28)సూర్యాపేట:భవిష్యత్తు అంతా సైన్స్ దే నని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందె సత్యం అన్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరై మాట్లాడారు. రేపటి భవిష్యత్తు అంతా సైన్స్ దే అని, అంతేకాకుండా ఈనాటి విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ విజ్ఞానాన్ని వారి నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని క్రమశిక్షణగా మెలిగి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన నాలుగు విభాగాల విద్యార్థులకు మెమెంటులతో పాటు , పుస్తక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రవణ్ కుమార్, రాంబాబు, సూర్యనారాయణలు అతిథులుగా విచ్చేసి విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని నింపిన ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ జీవి విద్యాసాగర్, జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గౌరవాధ్యక్షులు డివిఎన్ స్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యాదయ్య, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, దయానంద్, జెవివి నాయకులు సోమ సురేష్ క్రాంతి కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ చంద్రబాబు, సైదయ్య గౌడ్ రమణారెడ్డి గారు ఇతర జీవి నాయకులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) : పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు శుక్రవారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, స్థానిక నేతలు, కార్యకర్తల తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం, రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేయించడం, చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు. వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు. రోడ్లు, నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను వర్గీకరించి ఇవ్వాలని, ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్.శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్, నగేష్, హనుమంతు రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్, వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, బాబు, కుమార్, విజయ్, యాదయ్య, దేవరాజ్, కరుణాకర్, గణేష్, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్, కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

పాస్టర్ బండారి ప్రభుదాసు కుటుంబానికి చేయూత ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 28)సూర్యాపేట:నాగారం మండల కేంద్రం వర్ధమానుకోట గ్రామంలో పాస్టర్ బండారి ప్రభుదాసు సతీమణి కుటుంబాన్ని పరామర్శించిన చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు పాస్టర్ భార్య బండారి యశోద కుటుంబానికి నిత్యావసర సరుకులు బియ్యం, చీర, దుప్పట్లను శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం ప్రభాకర్, ఇరుగు సంసోన్ గుగులోతు బాలాజీ నాయక్,జలగం జేమ్స్ పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి బీజేపీకే మద్దతు ఇవ్వండి"

-జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ కార్యాలయంలోఅయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో, -సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడిందిఈ సమావేశానికి జిల్లా బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఎస్.రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు టపాల రామాంజనేయులు గారు ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.టపాల రామాం జనేయులు మాట్లాడుతూ,తెలంగాణలో బీజేపీ చేసిన అభివృద్ధి, గ్రామాల్లో కనిపిం చే మార్పుమోదీ గారి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పనులు చేసింది.ఇవి ప్రజల ఇంటివ ద్దకే చేరాయి.ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్ %–% ఉజ్వల యోజనతో లక్షలాది మహిళలకు ఉపశమనం.ఉచిత ఇళ్లు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు గౌరవ నివాసం.ఉచిత ఆరోగ్య సేవలు ఆయుష్మాన్ భారత్‌తో రూ.5 లక్షల ఆరోగ్య బీమా.వృద్ధులకు, రైతు లకు, దివ్యాంగులకు నేరుగా డబ్బు జమ పీఎం కిసాన్, పీఎం జనసేవా పథకాలు.గ్రామాల్లో రోడ్లు, కాల్వలు, తాగునీటికి భారీ నిధులు గ్రామీణ అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు.జనఔషధ కేంద్రాలతో చౌక ఔషధాలు పేద కుటుంబాలకు ఆరోగ్య భరోసా ఇవన్నీ కాంగ్రెస్ కాదు. కేంద్రంలోని బీజేపీ చేస్తోంది. అందుకే ప్రజలు బీజేపీపై నమ్మకం పెట్టుకు న్నారు.అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.రోడ్లు చెడిపోయాయి, నీటి సమస్యలు ఎక్కువయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైంది.ప్రజలు మోసపోవడం ఇక చాలు. నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిం చండి" అని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు1.ప్రతి గ్రామంలో బూత్ స్థాయి బీజేపీ బృందాలను బలపరచడం2.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం3.గ్రామాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను వివరించడం4.సర్పంచ్ అభ్యర్థుల ప్రచారానికి ప్రత్యేక బృందాల ఏర్పాటు5.గ్రామానికి గ్రామం విస్తృత ప్రచారం చేయడం."ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ప్రతి ప్రాంతంలో పార్టీ బలం మరింత పెంచుతూ, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో సర్పంచ్ స్థానాలను గెలుచుకునేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు."ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్, అంజి, నాగరాజు, శివన్న, గోపాల్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# లింగంపల్లి రైల్వే బ్రిడ్జి ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని బీజేపీ నేత రవికుమార్ యాదవ్ డిమాండ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) : లింగంపల్లి రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి, గుల్మోహర్ పార్క్ టర్నింగ్ నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్డు విస్తరణతో పాటు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు నిలిచిపోవడం వల్ల తీవ్ర రాకపోకల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి సాంటా మరియా స్కూల్ వద్ద నుండి లింగంపల్లి పెట్రోల్ బంక్ వరకు రూ.124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. కాగా పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుల్మోహర్ పార్క్ టర్నింగ్ నుంచి ఫ్లైఓవర్ విస్తరణ చేపట్టాలని, పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదే విధంగా అంజయ్యనగర్ స్మశానవాటిక సమస్యలను హిందూ, ముస్లిం, క్రిస్టియన్ కమ్యూనిటీల కోసం కేటాయించిన 5 ఎకరాల భూమిలో కనీస సౌకర్యాలు లేని కారణంగా స్థానికులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, మార్గం లేకపోవడం, ఆక్రమణలతో తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. కాలనీ వాసులు కోర్టుకు వెళ్ళి హద్దులు ఏర్పాటు చేయాలనే తీర్పు వచ్చినప్పటికీ, అధికారులు ఇంకా చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందన్నారు. వెంటనే ఆక్రమణలను తొలగించి, హద్దులు ఏర్పాటు చేసి, విద్యుత్ దహన సౌకర్యాలు, కనీస వసతులు కల్పించి స్మశానవాటికను అభివృద్ధి చేసి ప్రజా వినియోగానికి అందించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం స్వీకరించిన జెడ్ సి. హేమంత్ సానుకూలంగా స్పందించి, అంశాలన్నింటిని పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్, ఆత్మారామ్, బీజేవైఎం అధ్యక్షులు మహేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం పార్టీ అభ్యర్థులను గెలిపించండి .



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటనను విజయవంతం చేయాలి.దుగ్గొండి మండలం సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.నర్సంపేట/దుగ్గొండి కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఒక్కతాటిపై నిలబడి గెలిపించాలని పిలుపునిచ్చారు.అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి గారు విచ్చేయనున్నారని,సీఎం గారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు మరియు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం గారు శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్స్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ మెంబర్ రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు,డాక్టర్ పులి అనిల్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధారం, కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో, పరిచయ కార్యక్రమం చేపట్టిన, తోటకూరి. లక్ష్మణరావు:



సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి న్యూస్ :సిద్ధారం గ్రామపంచాయతీ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణ్ ఎంపిక చేశారు, ఇందులో భాగంగా,మట్ట చెన్నారావు, గుత్తా వసంతరావు. కొండ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో,ఇంటింటికి, గడపగడపకి, తిరుగుతూ, కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు వివరిస్తూ ప్రచారం మొదలుపెట్టారు.ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని, తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది. ఇప్పటికే, మట్ట చెన్నారావు గుత్తా వసంతరావు కొండా వినయ్ కుమార్ అనుచరులు, కార్యచరణ ప్రారంభించారు. గ్రామస్తులు లక్ష్మణులకు మద్దతు తెలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి.ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు. ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష్ణ. గోలమూడి కృష్ణయ్య నాకు ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. నల్లంటి రాంబాబు, నల్లగట్ల మోహన్, సాదు నాగమణి, సాదు పాపయ్య,తడకముల ప్రసాద్. తోటకూర శివ. కిన్నెర శివ. సాదు కృష్ణమ్మ. సాదు వెంకటేశ్వర్లు. సాదు వెంకయ్య. తదితరులు పెద్దలు పాల్గొన్నారు.




# నూతనవధూవరులనుఆశీర్వదించిన మండల అధ్యక్షుడు సిద్దన రమేష్..

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 నవంబర్ 2025.నూతన వదు వరులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆశీర్వాదం అందించారు. జోజిపేట నారాయణ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోతు కవిత -సురేష్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ , జోజిపేట శంకరం తండా గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు నాగోతూ దిలీప్ , హనుమ నాయక్ , మాజీ సర్పంచ్ రాంచంద్రు నాయక్ , మురహరి రవి , సునీల్ షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మీద తిరగబడ్డ ఇసుక ర్యాంపు సొసైటీ సభ్యులు ఇసుక ర్యాంప్ సిబ్బంది



వెంకటాపురం నవంబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం,ముత్రవానిగూడెం గ్రామపంచాయతీ, పరిధిలో నీ అబ్బాయి గూడెం, గ్రామం లో ఇసుక ర్యాంపు ప్రాంతంలో గురువారం రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఇలా చేయడంతో శుక్రవారం ఉదయం పొలం దగ్గరికి వెళ్తున్న రైతు నీ పొలం చుట్టూ వేసిన ఫెన్సింగ్ పోల్లు విరిగిపోవడం తో విరిగిన ఫెన్సింగ్ పొల్లు చూడడానికి వెళుతున్న రైతుని ఇసుక లారీలు తిరగడంతో ఫెన్సింగ్ పొల్లు విరిగిపోయాయని ఇది ప్రశ్నించిన రైతును ఇసుక ర్యాంప్ సొసైటీ మహిళా సభ్యురాలు చెప్పులతో దాడి చేశారు. రైతు ఎదురు తిరగడంతో ఇసుక ర్యాంప్ లో పనిచేసే వారు రైతు మీద దాడి చేశారు. ప్రశ్నించిన రైతుని నా ఇష్టం ఇది మా గిరిజన సొసైటీ కి సంబంధించిన ఇసుక ర్యాంపు మీకు అడిగే హక్కు లేదు.అని ఎదురు వాదనకు దిగింది ఇసుక ర్యాంపు దగ్గర గొడవ జరగడంతో గ్రామస్తులందరూ ఇసుక ర్యాంపు గొడవ జరిగే ప్రదేశానికి వచ్చి ఇదే విషయాన్ని అడిగినందుకు ఆ మహిళా ఇసుక ర్యాంపు సభ్యురాలు మరియు అనుచరులు కలిసి ఆ మహిళ మీద దాడి చేశారు. ఆ దాడిలో మహిళ గాయాలు కావడంతో పూర్తిగా అస్వస్థకు గురువై చలనం లేకుండా పడిపోయింది. ఇలా జరగడంతో గ్రామస్తులు అందరూ ఏకమై ఐటిడిఎ పిఓ గారు వచ్చేవరకు ఇక్కడ ఎలాంటి పని జరగకూడదని మాకు న్యాయం చేయాలని రోడ్లమీద బైఠాయించారు. అప్పటికి పట్టించుకోకపోతే మేము పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడతామని అంతేకానీ వెనకకు తగ్గే ప్రసక్తే లేదని పత్రికా ముఖంగా వెల్లడించారు. గిరిజనేతర (%దీజ%) ప్రజలు అంటే వారికి లెక్క లేకుండా పోయి%శీ%ది. వారి మీద బాహాటంగానే దాడులకు పాల్పడుతున్నారు. ఇలా మరొకసారి జరగకుండా ఉండాలని అధికారులు వచ్చేవరకు ఊరు ప్రజలంత ఇక్కడే బైఠాయించి అధికారులకు నా సమస్యలు చెప్పుకుంటామని పత్రికా ముఖంగా వారు చెప్తున్నారు. ఇలా జరిగిన కొంత సమయానికి స్పృహ లేకుండా పడిపోయిన మహిళలను ప్రజలందరూ కలిసి 108 ప్రభుత్వాహనంలోకి జాగ్రత్తగా ఎక్కించి సహాయానికి కొంతమంది మహిళలు తోడుగా వెళ్లారు.అక్కడి నుండి వెంకటాపురం ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని వెళ్లారు. ఇలా గొడవ జరగడంతో స్థానికంగా ఉన్న సిఐ రమేష్ గారు మరియు వెంకటాపురం తాసిల్దార్ వేణుగోపాల్ సంఘటనా స్థలానికి వచ్చి ఐటీడీఏ పీఓ గారికి సమాచారాన్ని అందించారు. ఐటీడీఏ పిఓ గారు తక్షణమే స్పందించి ర్యాంపును సమస్య పరిష్కారం అయ్యేదాకా సీజ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇలాంటి ఘటన మళ్లీ జరగకూడదని ప్రజలు రైతులు ఐటీడీఏ పీవో గారికి సంఘటన స్థలంలో జరిగిన విషయం అంత చెప్పారు. మాకు మా రైతులకు ఈ రాంపు వల్ల చాలా నష్టం జరుగుతుంది. అని రైతులు అధికారులకు చెప్పుకొచ్చారు. మరియు స్థానికంగా ఉంటున్న గిరిజనులు మేము అడిగినందుకు మా మీద దాడులు చేస్తున్నారని అధికారులకు చెప్పుకోచ్చారు. అధికారులు వెంకటాపురం తహసిల్దార్ వేణుగోపాల్ మరియు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ గారు టిఎస్ఎండిసి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని. ఐటీడీఏ పీవో గారు కలెక్టర్ గారితో మాట్లాడి ఇలాంటి పరిస్థితి మరలా జరగకుండా చర్యలు తీసుకుంటామని రైతులకు ప్రజలకు హామీ ఇచ్చారు.

# దీక్ష దీనస్ ను విజయవంతం చేయాలి



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండల కేంద్రంలో ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ శనివారం నాడు జిల్లా కేంద్రంలో దీక్ష దీనస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో భారీ మెజారిటీతో కష్టపడి గెలిపించాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదిని ప్రజలకు మన వాదన గట్టిగా వినిపించాలని ప్రకటన చేసినారు.ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిడి వెంకట్ రెడ్డి మాజీ మండల రైతు కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి బాతరాజు యాదగిరి మల్లేష్ గౌడ్ శ్రీధర్ రెడ్డి మల్లేశం గౌడ్ యాదగిరి గౌడ్ శంకర్ రెడ్డి సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి మల్లేష్ గంగాదేవి మల్లేష్ బాబు రమేష్ లింగస్వామి ఎర్ర అంజయ్య అమర్ మున్న గంగాధర్ శివ రాకేష్ దోర్నాల నరేష్ లింగస్వామి బండ్ల శ్రీకాంత్ మల్కాజ్గిరి కృష్ణ శ్రీకాంత్ సోమి శ్రీధర్ రెడ్డి శిఖ మహేష్ శివశంకర్ రాంప్రసాద్ విజయ్ గౌడ్ చిట్టంపల్లి సాయి దర్శన్ రాజు తదితరులు పాల్గొన్నారు



# పూలే ఆశయాలను సాధించాలి.

బీసీ సంక్షేమ గౌరవ అధ్యక్షుడు భైరు వెంకన్న గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 28)సూర్యాపేట: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలని బీసీ సంక్షేమ జిల్లా గౌరవ అధ్యక్షుడు భైరు వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ లకు సమూచితస్థానాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయ పార్టీలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు తో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీసీ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలె స్ఫూర్తిని కొనసాగించాలని సు చించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దాసరి వెంకన్న, బండ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు, భారత్, నగేష్, వెంకన్న పాల్గొన్నారు



# - సద్దలోనిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏకగ్రీవం

- బెల్లం నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల%శీ% సద్దలోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం బెల్లం నరసింహులు తండ్రి బెల్లం గోవిందు అనే వారిని గ్రామ పెద్దలు అందరి సమక్షంలో, సమ్మతితో ఎన్నుకొని నేడు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ప్రజలు అందరూ ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం29 నవంబర్ 2025



# విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న జిల్లా కలెక్టర్..

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గణిత ఉపాధ్యాయురాలుగా మారి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. శుక్రవారం మండలాన్ని ఆకస్మికంగా సందర్శించిన అనంతరం బాలికల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. అధ్యాపకుల విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన సిలబస్ లో నుంచి విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడిగారు. వసతి గృహంలో మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థి దశ నుండి కష్టపడి చదివే తత్వాన్ని అలవర్చుకోవాలని వారికి సూచించారు. చదువుకోడానికి మంచి వాతావరణం అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. బాలికల పాఠశాలలో ఒక విద్యార్థి జన్మదినాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలని విద్యార్థులకు మంచి ఆహారం అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య, తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్28::మద్దూరు(దూల్మిట్ట): మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన, కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్, షాట్ పుట్, వంద మీటర్ల పరుగు పందెంలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు మరియు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరేష్ హాజరవగా వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వరదరాజు మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలు పిల్లల శారీరక వికాసానికి తోడ్పడతాయని సందేశం ఇచ్చారు. క్రీడలు యువతకు ఉల్లాసం, ఉత్సాహం, శారీరక దారుఢ్యాన్ని అందించి, అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు చూపుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా నరేష్ మాట్లాడుతూ తన బాల్యంలో ఆడిన ఆటలే తనకు స్పూర్తిగా నిలిచాయని ఉద్యోగ సాధనలో ప్రధాన లక్ష్యాన్ని సూచించాయని, ఇదేవిధంగా ఉన్నత స్థానాన్ని విద్యార్థి విద్యార్థులు చేరుకోవాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట నరేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.










## పి.డి.ఎస్.యు జిల్లా నూతన అధ్యక్షుడిగాపుల్లూరిసింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా పిడమర్తి భరత్ ఎన్నిక..



పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగ సమస్యలు పరిష్కరించాలి విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి.డి.ఎస్.యు 23వ మహాసభలో నూతన కమిటీ ఎన్నికైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు అందించాల్సిన 8200 కోట్లు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా నూతన అధ్యక్షులుగా పుల్లూరి సింహాద్రి, కార్యదర్శిగా పిడమర్తి భరత్, ఉపాధ్యక్షులు పులి రాఖి, సహాయ కార్యదర్శి బోర లెనిన్, కోశాధికారి భార్గవ్, సభ్యులుగాప్రవీణ్ , గోపి తదితరులు ఎన్నికయ్యారు.




# అయిజామండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి.

జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా నేడు మధ్యాహ్నం మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. అయిజడాక్టర్ రాజు సార్, శ్రీకాంత్, నాగరాజులు పాల్గొన్నారు.





# -మండలం లో మెజారిటీ సర్పంచ్ స్థానాలు గెలవాలి

-జిల్లా బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ యస్.రామచంద్రారెడ్డిజోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణంలో సర్పంచ్ స్థానిక సంస్థల యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశం వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు 2023 రామచంద్ర రెడ్డి గారు అల్లంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ సార్ గారు హాజరయ్యారు రామచంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు నైతిక హక్కు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఉందన్నారు ఎందుకనగాఈరోజుగ్రామపంచాయతీలకు ఎక్కువ మొత్తంలో నిధులు మొత్తం కేంద్ర ప్రభుత్వం నుండేవస్తున్నాయన్నారు దాంట్లో భాగంగా రేషన్ బియ్యం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రోడ్ల మార్గాలు మరుగుదొడ్ల నిర్మాణం ప్రధానమంత్రి గ్రామీణ ఇండ్ల నిర్మాణానికి అత్యధిక మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు అలాగే రాబోయేటువంటి సర్పంచ్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుంచి అధిక మొత్తంలో నిధులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు అలాగే సర్పంచ్ అభ్యర్థులను బిజెపి పార్టీ అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని కోరారు ప్రతి ఒక్కరూ బీజేపీ కార్యకర్త పోటీలలో పాల్గొనాలని విజయం దిశగా అడుగులు వేయాలని కోరారు అందుకు అరుణమ్మ గారు సహకారం ఇప్పటికి ఉంటుందని జిల్లా నాయకుల సహకారం ఉంటుందని అవసరమైతే అన్ని విధాలుగా ప్రచారంలో పాల్గొని బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు కావున బిజెపి కార్యకర్తలు ధైర్యంగా ఎన్నికలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ఒకటికి రెండుసార్లు పరిశీలించిన పిదప నామినేషన్ పత్రాలు ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు దానికి సంబంధించినటువంటి అన్ని విషయాల గురించి ఈరోజు కార్యకర్తలకు దిశాన్ని దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్ గారు మాజీ మండల అధ్యక్షులు నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు తనగల రవి గౌడు నరేష్ రాఘవేంద్ర మండల యువ మోర్చా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రకాశం రంగస్వామి రాజు గౌడ్డాలప్ప గౌడు పరమేష్ గౌడ్ మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమురవెల్లి దేవస్థాన ఈఓ

## కార్యాలయం ముట్టడికి బీసీ సంఘాల పిలుపు

జాయ మల్లేష్ ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాన్ని తప్పుపడుతూ ఈ నెల 30న దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు బీసీ సంఘాలు ప్రకటించాయి.ఆలయ కమిటీ చైర్మన్ పదవి గొల్ల%-%కురుమలకు ఇవ్వాల్సిన చోట,రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం ఎండోమెంట్స్ శాఖ అధికారుల దుర్వినియోగానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు.ఈ నేపథ్యంలో గొల్ల,కురుమ సంఘాలు సహా బీసీ సబ్బండ ఉపకులాల నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చిన వారు జాయ మల్లేశ్ కురుమ,కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి,బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ,జనగామ జిల్లా.









# రేబర్తిలో పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీడీవో ఎస్ రామ్మోహన్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్28::మద్దూరు(దూల్మిట్ట):: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి ఎస్ రామ్మోహన్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఎలక్షన్ నిర్వహణకు తగిన మౌలిక సదుపాయాలు కలిగి ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగింది. అనంతరం ఇట్టి సందర్శనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తగిన సూచనలు జారీ చేశారని, పంచాయితీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వరదరాజులు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్రభాను, సూపరిండెంట్ వేణు గోపాల్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని తుమ్మల చెరువు గ్రామంలో బి కే యం ఆర్ యూత్ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బోయ రామకృష్ణ, శివరాజ్ కుమార్ లు,తదితరులు ఉన్నారు.



# దుర్గం చెరువులో 1.5 లక్షల చేప పిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) :** మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గం చెరువులో మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, ప్రభుత్వం తరపున 100 శాతం సబ్సిడీ పై ఉచితంగా పంపిణీ చేసిన 1,50,000 ఒక లక్ష యాభై వేల చేప పిల్లలను టి ఎస్ ఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఖదీర్, డిప్యూటీ డైరెక్టర్ పూర్ణిమ, శేరిలింగంపల్లి డీసీ.ప్రశాంతి లతో కలిసి ఎమ్మెల్యే చీ చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీలి విప్లవం సాధనలో భాగంగా నీలి తెలంగాణ సాధనకై ముందుకు అడుగులు వేయడానికి ఎంతగానో దోహదపడుతుంది అని దానిలో భాగంగా ఉచిత చేపలు పంపిణి చేసి మత్స్య కారులను ఆదుకుంటుందని, మత్స్య కారుల జీవితాల్లో వెలుగును నింపుతున్నారని, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోని సామాజిక బాధ్యత చెరువులను పరిరక్షించాలని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 64 చెరువులను సుందరికరణ చేయడం జరుగుతుందని, దశల వారిగా అన్ని చెరువులలో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుంది అని, మత్స్యకారులలో జీవితాలలో వెలుగులు నింపుతామని, అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాయదుర్గం ఫిషర్ మెన్ కో అపరేటివ్ ప్రెసిడెంట్ సురేందర్ కుమార్, సభ్యులు శ్రీశైలం, నరేందర్, అశోక్, సురేష్, విరస్వామి, భిక్షపతి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కండ్రాజు రవి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య ఆధ్వర్యంలో నక్క వాని గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కండ్రాజు రవి ని బలపరిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచ్ గా గెలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ,ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం మార్గం చూపుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య, గ్రామ యువ నాయకుడు బొట్టు గణపతి ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ బండకింది హరిబాబు, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి, ఎండి మసూద్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి ,నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్,చెరుకూరి శ్రీనివాస్, దాతరపు నరేష్, గుర్రపు బాలరాజు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నారాయణ కాలేజీ నుండి దీప్తిశ్రీ నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి సీసీ రోడ్డు నిర్మాణం పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని నారాయణ కాలేజీ నుండి దీప్తిశ్రీ నగర్ కాలనీవరకు నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగినదని, మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయ శక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, సంతోష్, మల్లేష్, నారాయణ, జిహెచ్ఎంసి ఎఈ. సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీసు,బ్యాంకుల సమన్వయ సమావేశం...



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాగొంతుక) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులతో శుక్రవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి మాట్లాడుతూఆయన మాట్లాడుతూ బ్యాంకులు%-%పోలీసుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఆలస్యాలను తగ్గించడం, సైబర్ నేరాలకు సంబంధించిన బ్యాంకింగ్ సమస్యలకు వేగవంతమైన స్పందన ద్వారా సమర్థవంతమైన చర్యలను తీసుకోవడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యమనీ, సైబర్ మోసాలు అత్యంత తీవ్రమైన బెదిరింపులలో ఒకటిగా మారాయని, ఆన్లైన్ స్కామ్లు, నకిలీ ఇన్వెస్ట్మెంట్ పథకాలు, ఫ్రీ%-%లాంచ్ ఆఫర్లు మరియు ఇతర డిజిటల్ మోసాల వల్ల పౌరులు భారీ మొత్తంలో డబ్బు కోల్పోతున్నారని తెలిపారు. అనేక బాధితులు జీవితాంతం పొంచి పెట్టుకున్న పొదుపులను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, సాంప్రదాయ నేరాలైన దొంగతనం, స్నాచింగ్ కంటే సైబర్ నేరాల ఆర్థిక ప్రభావం ప్రస్తుతం ఎంతో ఎక్కువగా ఉందని అన్నారు. బాధితుల నష్టాన్ని త్వరగా తిరిగి పొందేందుకు బలమైన వ్యవస్థలు అవసరమని, ముఖ్యంగా ఎస్బిఐ బ్యాంకులు సహా అన్ని బ్యాంకులు కేంద్రస్థాయి సైబర్ సెల్స్ను ఏర్పాటు చేసి ఫిర్యాదులపై వేగవంతంగా స్పందించాలని సూచించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఇన్వెస్ట్మెంట్ చేయడానికి ముందు ధృవీకరించాలని, ఏ అనుమానాస్పద కార్యకలాపం కనిపించిన వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో, దర్యాప్తుకు కీలకమైన అకౌంట్ స్టేట్మెంట్లు, %ఖ్జ% పత్రాలు ఇతర వివరాలను ఇవ్వడంలో బ్యాంకులు తరచూ ఆలస్యం చేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ సమావేశానికి మెడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాధాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డిసిపి వై.వి.ఎస్. సుధీందర్, క్రైమ్స్ డిసిపి ఎ. ముత్యం రెడ్డి, మాధాపూర్ ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్, అడీసీపీలు, ఏసీపీలులు, ఏసీపీలులు, ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు సిబ్బంది హాజరయ్యారు.



# గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సాల్వపూర్ మిద్దెల శ్రీధర్ గౌడ్,నారాయణపురం పొన్నాల స్రవంతి, దబ్బకుంటపల్లి కొంతం చంద్రకళ స్వామి, రామచంద్రగూడెం గొలుసుల కనకయ్య, ఇటికాలపల్లి కొలుగూరి రాములు, గోపాల్ నగర్ పేరబోయిన కళ్యాణి పరశు రాములు, చిన్న రామచెర్ల ఆజాం, ఆలింపూర్ గ్రామం పాకాల పద్మ నరసింహులులను అభ్యర్థులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామాన బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ నారేండ్ల బాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, పర్వతం మధు ప్రసాద్, సీనియర్ నాయకులు ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, చందు, ఎండి అజీమ్, తిరుపతి గౌడ్, ఆముదాల భూపాల్ రెడ్డి, బొమ్మెన నర్సింలు, వద్దీ మల్లయ్య ,వెంకటయ్య, సిరి పాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్28) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్లు ఎన్నికల సన్నాక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరై వారు మాట్లాడుతూ మూడవ విడతగా శాయంపేట మండలంలో జరగనున్న స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామపంచాయతీకి వచ్చే నిధులలో ఎక్కువ మొత్తం బిజెపి కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయి గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని గ్రామాల అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో ముందుకు వెళుతుంది కనుక బిజెపి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయల్ని నిర్వీర్యం చేసి ఇన్ని రోజులుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఈరోజు స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తుంది కనుక ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప,జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుప, మామిడి విజయ్, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్, మోత్కూరి సత్యనారాయణ, యువర్ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్,లడే శివ, దళిత మోర్ఛ మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శులు మేకల సుమన్, వంగరి శివ, కోశాధికారి కుక్కల మహేష్,ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు, వంగాల భాస్కర్ రెడ్డి, పున్నం సాంబయ్య, పెద్దిరెడ్డి సీతారాం రెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడెడ్ల పైడి, మంద మధు, చెక్క దినేష్, కొంగరి సుధాకర్, మైల ప్రమోద్, కన్నెబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిల వెంటపడుతున్నపోకిరీలు




నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:28నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్న ఆడపిల్లలను ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్నటువంటి పోకిరీలను మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ వారు తమ ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి, మిర్యాలగూడ డిఎస్పి కౌన్సిలింగ్ ఇచ్చారు.